The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

# గోలకొండ పత్రిక

తూప్రిపుబజారు, హైద్రాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥చందా రూ ౬-౦-౦
అర్థ ,, ,, ౩-౦-౦
విడి ప్రతిక ౦-౧-౦

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn. MONDAY 16-7-1934

1074611

ప్రాతపత్రికకు
వెల ప్రత్యేకము

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీ భావనామసం॥ ఆషాఢ శు॥ ౫ సోమవారము ౧౦ ౧౦-౧౩౪౩ఫ. { సంచిక ౨౦

## వెంట్రుకలకు రంగు అక్కఱ లేదు

మేము కొన్ని రకాల శోధనలను పరిశోధనలనుచేసి మంచి నెరసిన వెంట్రుకలను సహజముగా నలుపు చేయుచున్నాము. వెంట్రుకలను రాలిపోకుండ చేయుచున్నాము, తెల్లబాఱకుండ మందుల్లేయు తైలము నొకదానిని కనుగొనినాము దానిని క్రమముగా వాడినచో ముసలివారు యువకులవలె అగుదురు. ఇదియున్నచో వెంట్రుకలకు రంగువేయు పనులు వేరే అక్కర లేదు ... లకును ... కబడును

సీసా ౧-౮-౦ టపా ఖర్చు ప్రత్యేకము.

Punj... ical & Perfumery works
Amritsar

## శ్రీకృష్ణాభవన్ రెస్టారెంట్

రుచ్యములగు ఫలాహారములు, మంచిభోజనము. ప్రయాణీకులకు విశ్రాంతి సౌకర్యములు అన్నియు చౌకవెలలలో లభించగలవు. స్పెషల్ సామానులుకూడ ఇచట అమ్మబడును

కే. యస్ కృష్ణయ్య ప్రొప్రయిటర్

అజీజ్‌బిల్డింగ్, "సెయింట్ జార్జస్ గ్రామర్ స్కూల్" ఎదుట,

కింగ్‌కోటిరోడ్డు, హైద్రాబాద్ (దక్కన్).

భగీరథలాల నారాయణ్ జీ అత్తరు వ్యాపారము.

మహీకమాన్ హైద్రాబాదు

మావద్ద అన్నివిధములైన స్వదేశీ అత్తరు తైలములు అగరుబత్తీలు సరసమూల్యమునకు ... విలువ్మబడును.

## మంచి జరద

... నజర్ ఆలా హైం కాలాజరద ... తబివుస్థులోంనే నిరాలాజరద ... అ
నర ... అసిలియ్యత్తు యహీమమ్మ. అంబర్ నేథి ఆలాహైం పట్యాలజరద.

మిల్నేకాపతా

యం. డి. దత్తాత్రేయకంపెని సుల్తానుబజారు హైద్రాబాదు దక్కన్,

ఫీ తులా రు 0—1—0 ఫీ సేర్ రు 5—0—0

## ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

స్థాపితము 1923

హైదరాబాదు బ్రాంచి ఎడ్వైజరీబోర్డు మెంబర్లు

(1) దివాన్‌బహాద్దుర్ ఎస్. అరవముదయ్యంగారు (చైర్‌మన్)
(2) ధర్మవీర్ వామన్నాయక్‌గారు
(3) దేశముఖు పింగిలి కోదండరామరెడ్డిగారు
(4) దిన. షి. ఇటాలియాగారు
(5) సేత్. బలదేవదాస్‌గారు

వడ్డీరేట్ల వివరములు


| | | | |
|---|---|---|---|
| బంగారు నగల హామీపై | అప్పులు | నూటికి | రూ. ౬ |
| ప్రభుత్వ ప్రామిసరీ పత్రముల హామీపై | ,, | ,, | ౬ |
| సరకుల హామీపై | ,, | ,, | ౭ |

బెజవాడ, బొంబయి, కలకత్తా, మద్రాసు బెంగుళూరుహుండీలు సరసమైన రేట్లకు అమ్మబడును. ఎగుమతి దిగుమతి హుండీలు అనుకూలమైన రేట్లకు వసూలు చేయబడును.

వివరములకు బ్యాంకికి వ్రాసిన తెలియగలవు

రావుల సుబ్బారావు
Manager

## కిర్లోస్కర్ పంపులు



ఇవి చిన్నవియు పెద్దవియు పలురకములు పలువురికోరికలకు తగినట్లు అనేకములు చేయబడి యున్నవి. నీకు ఇంటిలో ఉపయోగించుకొనుటకైనను, పొలములకు నీరు తోడుటకైనను, యంత్రాలయములలో ఉపయోగించుటకైనను పంపు కావలసినయెడల మావద్దనుండు హాజరులో సరిగా సరిపోవునదొకటి దొరకగలదు.

ఇండియా అంతటను వేలకొలది
ఉపయోగింపబడుచున్నవి

బొమ్మల క్యాటలాగు పడుగుడు.

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్

కిర్లోస్కర్వాడి, (జిల్లా) సతారా

# 'విషాద సారంగధర' నాటకము

## కొన్ని కల్పనాలోపములు

( బుక్కపట్టణము రామానుజాచార్యులు )

కీర్తిశేషులైన ధర్మవరము కృష్ణమాచార్యులవారు రచించిన బహుళ నాటకములలో, వారి "విషాదసారంగధర" నాటకము మకుటప్రాయము. అది ప్రప్రథమున ౧౮౯౧వ సంవత్సరమున ప్రదర్శింపబడి, ౧౯౧౪వ సంవత్సరమున ముద్రింపబడియె. ఈ దీర్ఘకాలమును దానిని పాఠకమహాశయులు, దిదృక్షులు, విమర్శకులు కొనియాడుచుండుటయే కాక, అది యాంధ్రనాటక సాహిత్యమున నూతన నిర్మాణశక్తిని ప్రోత్సహించినదనియు జెప్పవచ్చును.

### ప్రసిద్ధికి గారణములు:—

"విషాదసారంగధర" నాటకము ప్రసిద్ధిబడయుటకు రెండు ముఖ్య కారణములు గలవు. ఆంధ్ర సారస్వతమున నయ్యదియే ప్రథమ విషాదాంత నాటకము. ఈ విశేషత గలిగియుండుటయేకాక, దాని కథానిర్మాణకౌశల్యమును, పాత్రపోషణమును, అత్యంత ప్రశంసనీయములు. ఆంధ్రాంగ్ల సాహిత్యకోవిదులును, సుప్రసిద్ధ విమర్శకులు, నైన శ్రీమత్ శీలం వీరభద్రుడుగారు, ఎమ్. ఏ. ఈ నాటక ప్రాశస్త్యము నాంధ్రలోకమున కెఱిగించియున్నారు. వర. పింగళ సంవత్సరపు "ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచికలో" "ఈ నాటకమునందలి పాత్రపోషణము శ్లాఘనీయము" అనియు కీర్తిశేషులగు ధర్మవరము కృష్ణమాచార్యునిచే రచియింపబడిన "సారంగధరము" తప్ప నీ యాంధ్రభాషయందు విషాదరూపకమను నామమునకు తగిన వేఱొండు నాటకము కానరాదు. అనియు జెప్పియున్నారు. ఇటీవల ఆ నాటకమున కనుబంధముగా ముద్రింపబడుచున్న వారి "చిత్రాంగీపాత్రపోషణ" వ్యాసమున "ఈ వ్యాసము "విషాదసారంగధరము" నకు జెందిన విమర్శలోని యొక భాగము" అని శ్రీ వీరభద్రుడుగారు వ్రాసియున్నారు. నాకు దెలిసినంతలో నితర భాగములను వారు ప్రచురించియుండలేదు. తోచినట్లు కొంతవఱకు దీర్చుట నాయుద్దేశములలో నొకటి.

(శ్రీయుత వీరభద్రుడుగారి రెండు వ్యాసములను "సారంగధ[illegible]" మూపెన కూర్చున "ఒక నాటకాభిమాని యొనర్చిన [illegible]పన" తక్క, ఇతర విమర్శలను గాని ఈ యిద్దరిని యాధారముగాగొని కీ. శే. కృష్ణమాచార్యులయనంతర మితర నాటకకర్తలు వ్రాసిన నాటకములను గాని ఈ వ్యాసమున నేను జర్చింపబూనలేదు.)

### విమర్శావశ్యకత

ఈ నాటకము నందలి ఘటనాచాతురియు గుణచిత్రణమును, అద్భుతములనియే నా సునిశ్చితాభిప్రాయము. ఆచార్యులవారి నాటకములలో నెల్ల నియ్యది సర్వోత్కృష్టమనుట కెట్టి సందియమును లేదు. నేను జదివిన ఆంధ్రనాటకములలో నెల్ల నాకిదియే ప్రియతమము. ఇట్టి యుత్తమ నాటకము కూలంకష విమర్శకు గుఱియైననేగాని దాని ప్రాశస్త్యము ప్రస్ఫుటము కాజాలదు. పక్షపాత రహితము కాని సవిమర్శన మెట్టి కావ్యమునకైన నికషోపలము. స్తోత్రపాఠకసమ్మతమైనను, నిర్హేతుకనిందపరమైనను, [illegible] మూలగుటచే అవిశ్వసనీయములై కావ్యమునకే కళంకము నాపాదించును. "ఆంధ్రనాటక పితామహు"ని కల్పనా చమత్కారమునగల దోషము లెవ్వియో గుర్తింపక యాతని కృతుల నాదర్శముగగొను నితర నాటకకర్తలు ప్రమాదవశమునను నా లోపముల గుణములుగ భావించి, వాని ననుకరించి, శాశ్వతముగ దమరూపకముఖముల మార్చి, మన నాటకకళాభివృద్ధికి ప్రతిబంధకముల ఘటింప గారకులగుదురు. విమర్శకుని కార్యము అసమంజసమగు నిరసనము కాదు సహృదయానీతమగు స్తోత్రపాఠమును గాదు, సప్రమాణమగు గుణానుగుణ నిరూపణము మాత్రమే. "విషాదసారంగధరము" నందలి గుణచిత్రణమును విద్యావిశారదులు కొందఱిదివఱకే యొనర్చియుండుటచే, పునరుక్తి యగునను భయమున నాకార్యమును బ్రస్తుతమున మానితిని. కాని దాని కల్పనము నెవ్వరును జర్చించియుండలేదు. చిరపరిచయమువలన కల్పనమునలోపములని నాకు దోచిన కొన్ని విషయములను జర్చించి, నాటకముఖమున నవతయుడు తెలిపినట్లు "నిర్భీతిగా నెవరికి రుచ్యమైనను, ఎవరికరుచికరమైనను... సహేతుకముగా విమర్శించి, విషయముల నప్పటికి నిశ్చయించి, పరిమార్చి ఉపయోగించి... గనినముననే చేలమన్న సారాంశము విశదీకరింతును." ఆ వకాశము లభించినయెడల పాత్రపోషణమునందలి లోపములగూడ సమయాంతరమున విమర్శింపగలను.

### నాటకమునకు ప్రధాని లక్షణములు.

(౧) కథాకల్పనము. (౨) పాత్రసంపోషణాక్రమము (3) కవిత్వము, అను మూడు ప్రధానలక్షణముల సమ్మేళనముపై నాటకజీవ మాధారపడియుండునని పాశ్చాత్యనాటక కళాసమాలోచకుల యభిప్రాయము. కొందఱు నాటకకర్తలు సంవిధాన చమత్కారముననే తమ యావచ్ఛక్తిని ధారవోసియున్నారు. మఱికొందఱు పాత్రసంపోషణమే ప్రధానవిషయమని భావించిరి. నాటకజీవమునకు కవిత్వము సాహాయ్యకారియగు నొక యుపాంశముగాని యిది యపరిత్యాజ్యము కాదని యాధునిక నాటకకర్తల యభిప్రాయము. ఇప్పటి యాంగ్లేయ నాటకకర్తలలో నగగణ్యుడైన శ్రీ. జార్జి బెర్నార్డుషా గారు తమనాటకములన్నిటిని కేవలగద్యాత్మకముగ నొనర్చుటయేకాక, కవితారసమున కొప్పదమైన దఱచుగ నొసంగరు. ఆంగ్లనాటక సామ్రాజ్యమునకు శాశ్వత సార్వభౌముడైన షేక్స్పియరు మహాకవి నాటకములలో ప్రాయికముగ నీమూడు లక్షణములును సమానముగా పాటింపబడియున్నవి. అయ్యును, ఆతడు తన కళాపరిపూర్ణత్వమును బొందినపిమ్మట విషాదనాటక చతుష్టయమున గుణపోషణమునే ప్రధానాంశముగా పాటించియున్నాడు.

### విషాద సారంగధరకల్పనా ప్రౌఢిమ

విషాద సారంగధర నాటక రచనమున కృష్ణమాచార్యులవారు ఆంగ్లనాటక పద్ధతులనే ముఖ్యాధారములుగ గొనియుండుటచే, ఆంగ్ల విమర్శనాపద్ధతులవలననే దానిని జర్చించుట యుక్తము. కవిత్వధోరణి యెట్లున్నను కల్పనాప్రౌఢిమను, చారిత్రోజ్జ్వలనా నైపుణ్యమును వారు అన్యోన్యతుల్యములగా నెంచిరి. చిత్రాంగీపాత్రపోషణను ఆంధ్రనాటక సారస్వతమునకు[illegible] పూర్వాదృశ్యము కాని యింతమాత్రమున ఆచార్యులవారు కథాప్రణాళికయందలి యల్లికసొంపును దిరస్కరించిరని మనము మర్మపాటు పడరాదు. వారికి బూర్వము సారంగధర కథను రచించిన కవుల కథాధోరణి "విషాద సారంగధరము"ను బోల్చినయెడల, ౧యభిప్రాయము యాథార్థ్యము రూఢికాగలదు.

### నాటకమునందలి మార్పులు

తమ యుపోద్ఘాతమున ఆచార్యులవారిట్లు వ్రాసియున్నారు:

"ఇదివఱకు ద్విపదకావ్య మొకటియు, పద్యకావ్యమొకటియు నీచరిత్రము ప్రకటించియున్నవి. ద్విపదకావ్యమునందలి వృత్తమును బట్టిచూడ, రాజనరేంద్రుడు సారంగధరునికై కన్య నన్వేషించుటలో చిత్రాంగి రూపపటమును దెచ్చినట్లును, ఆయమ రూపమునకు ప్రమసి రాజు తానేయామెను బరిణయము మాడినట్లును, తెలియవచ్చుచున్నది...... ఇక పద్యకావ్యములోని కథ విమర్శింప నిష్ప్రయోజనమగుపడదు.

కం. కలరాయిల రాలునిక్కి
గులనతి రత్నాంగి భోగకుటిలశిరోజా
తిలకము చిత్రాంగియునన
నెలజవ్వను లిరువురంబు జెందుని భావ్యల్.

అని చెప్పబడి, చిత్రాంగిని బెండ్లియైన తర్వాతనే యతనికి సారంగధరుడను పుత్రుడుదయించినట్లు వచియింపబడియున్నది."

### పూర్వకవులు

నాటకకర్త తెలిపిన ప్రబంధము చేమకూరి వేంకటకవి కృతము. ద్విపదకావ్య మొక్కటి మాత్రమే తమకు దెలిసినటు వారు చెప్పియున్నారు. దాని రచయిత పేరైన దెలుపలేదు. కాని శాలాశంభుదాసుడు, పరమశివాభక్త. "శివపార్వతీభావ"? మనుదాంకితుడైన మాదినుంచి తిమ్మకవి, అను మున్నురుపు ఈయాటివృత్తము ద్విపదగా మార్చియున్నారు.

(మా. మాదినుంచి తిమ్మకవి ప్రణీత "సారంగధరచరిత్రము" వను శ్రీ చిలుకూరి అప్పారావుగారు ప్రకటించిరి. తిమ్మకవి కృతికిని, "విషాదసారంగధర" నాటకమునకును కొన్ని శాబ్దికసామ్యము లున్నవి. తిమ్మకవి కృతియందును చిత్రాంగి పాత్రీభూతుని భోగతయని అని వర్ణింపబడియున్నది. తాము చూచిన ద్విపదకావ్యమున చిత్రాంగిని రాజుభార్యయని చెప్పబడినది. అని ఆచార్యులవారు చెప్పియుండుటచే, వారాధారపడిన ద్విపదకావ్యము తిమ్మకవి కృతము కాజాలదు. కావున తిమ్మకవి కావ్యమునకును, నాటకమునకును గల సామ్యములకు గారణము. ఉభయ రచయితలును వేఱొండు కావ్యమును జూచియుండవలెనని యూహింపవలసియున్నది. తిమ్మకవి ద్విపదకావ్యము కాక ఇతర ద్విపదకావ్యములు నాకిప్పటిలో లభింపలేదు.)

### సామ్యవైషమ్యములు

విషాద సారంగధరము నందలి కథావిధాన ప్రాశస్త్యము జర్చింపవలెనన్న, నాటక కవికిని, తత్పూర్వకవులకును, గల—(1) సామ్యములను, (2) వైషమ్యములను, (3) నాటకకర్త స్వకపోల కల్పనములను, సూక్ష్మముగ బరిశీలింపవలసి యున్నది.

### సామ్యవిషయములు

ఆచార్యులవారీ క్రింది విషయములను గావ్యకవులనుండి గ్రహించియున్నారు:—[1] చిత్రాంగి రాజుభార్య (ఇది ద్విపదకావ్యములో నున్నదని నాటకకర్త చెప్పియున్నాడు. ప్రబంధమున నామె భోగస్త్రీ); [2] రాజు వేటవెడలుట, [3] సారంగధరుడు పావురముతో నాడుట, పావురము చిత్రాంగి నగరమును బ్రవేశించుట; [4] పోవలదను సుబుద్ధి ప్రార్థన అను సారంగధరుడు నిరాకరించుట; [5] చిత్రాంగీ సారంగధరుల సంభాషణము, ఆమె భయపఱచుట, ఆతని ప్రత్యుత్తరము; [6] చిత్రాంగి రాజున కాగ్రహము పుట్టించుట, [7] రత్నాంగి సారంగధరుని రక్షింప రాజును బ్రార్థించుట [8] సారంగధరుని విషాదము; [9] కరపాదచ్ఛేదనము, [10] రత్నాంగీ చిత్రాంగుల వివాదము, [11] రత్నాంగి తన కొడుకును జూచి దుఃఖించుట, [12] సారంగధరుడు చిత్రాంగి దౌరాత్మ్యమును దల్లికి జెప్పివేయుట, [13] శిక్షానంతరము రాజు దుఃఖించుట —ఈవిషయములను బూర్వగాథలనుండి నాటకకర్త గ్రహించియున్నాడు.

### ii వైషమ్య విషయములు

1 కావ్యములలో, చిత్రాంగి రాజుభార్యయో, భోగస్త్రీయో, యైనపిమ్మట, సారంగధరుడు జనించెనని యున్నది; నాటకమున సారంగధరుడు చంద్రకళను బెండ్లియాడినప్పుడు; రాజు చిత్రాంగిని పెండ్లాడెననియు, సారంగధరునికన్న చిత్రాంగి నాలుగుసంవత్సరములు చిన్నదనియు, నున్నది; 2. కావ్యములలో, సారంగధరునికి యౌవరాజ్య పట్టాభిషేకము జఱిగినది నాటకములో, నది యుద్దేశింపబడినది; 3. కావ్యములలో, సారంగధరుడు చిత్రాంగి భవనము ప్రవేశించినపుడు, 'వాకిటిపెద్దలు, "పోటిచేడియలు," యుండిరి, నాటకమున, నొకదాసి మాత్రముండె. యతని ప్రవేశానంతరము వెడలిపోవును; 4. కావ్యములలోనున్న రాజుయొక్క విపుల విరహవర్ణనము నాటకకర్త వదలివేసినాడు, 5 రాజనరేంద్రుని మిత్రులును. ఆప్తులును సారంగధరుని సమక్షమున చిత్రాంగిమోపిన నిందవిషయము ప్రశ్నించిరి, నాటకమున నీ కార్యము విభావసుని కప్పగింపబడినది సారంగధరుని ప్రత్యుత్తరము జాబున నున్నది, 6. కావ్యములలో, లేని నేరము తనపై చిత్రాంగి మోపెననియు దప్పు చిత్రాంగిదనుట చెట్టుమనియు, సారంగధరుడు రాజితో ననును; నాటకము చిత్రాంగిచే మనర నమగవలెనని సారంగధరుడు మంత్రికి వ్రాయును, (7) కావ్యములలో వారికి చిత్రాంగి తనకు దరే ఖలకు సారంగధరుని దుష్టటమును జూపును, నాటకమున, దుష్టటమును మాత్రము చూపును, [8] కావ్యములలో ఆకాశవాణి, సిద్ధుడు, మొదలైన విషయములున్నవి. నాటకమున లేవు; (9) కావ్యములలో, సారంగధరుని శిక్షించినస్థలమునకు రాజు మాత్రము పోయెనని యున్నది; నాటకములో, నాతడు రత్నాంగిసహితుడై పోయెనని యున్నది. (౧౦) కావ్యములలో, సారంగధరుడు ఆరోగ్యవంతుడై తలిదండ్రులు జూడవచ్చి, వారికి సుమాడుపుట్టునని చెప్పిపోవును. నాటకమున నతడు మృతుడగును గాని యీసమయమున నతని భార్యగర్భవతియైయుండును —ఇవి మూలగ్రంథములకును, నాటకమునకును,గల ముఖ్యవైషమ్యములు.

### iii కల్పితవిషయములు

[౧] తనవివాహపూర్వము చిత్రాంగి విభావసునివెంట సారంగధరునికి జెప్పిపంపిన సందేశము, [౨] వేటకుబూర్వము సారంగధరుని యువరాజునుగ రాజాదేశించుట, [౩] చిత్రాంగి సారంగధరుని రూపపటమును జూచి మోహించుట. [౪] సారంగధరుడు, సుబుద్ధి, చతురంగమాడుట, [౫] చిత్రాంగి సారంగధరున కుత్తరము వ్రాసి పంపుట; [౬] వివాహపూర్వవృత్తాంతములను చిత్రాంగి సారంగధరునకు జెప్పుట; [౭] కమల [illegible]; [౮] చిత్రాంగి [illegible] [౯] [illegible]సారంగ

[illegible] [౧౧] [illegible] విచారణము, [౧౨] [illegible] [౧౩] [illegible] భార్యయగు చిత్రాంగి సౌందర్యమును సారంగధరుడు రత్నాంగికి తెల్పుట; [౧౪] సారంగధరుని తలంపును విని చిత్రాంగి రాజునకు చెప్పుట, [౧౫] సుబుద్ధి యుక్తమగు ప్రశ్నలు, [౧౬] చిత్రాంగి పశ్చాత్తాపము, [౧౭] అపకీర్తి కలుగునని రాజు దుఃఖపడుట; [౧౮] రాజునకు రూపవతులు [illegible] వ్యసనములుదొలగుట, [౧౯] [illegible] రాజు జపంపుట, [౨౦] చిత్రాంగి శోకమంగీకరించుట, [౨౧] సారంగధరుని మరణవార్త విని, చిత్రాంగి చచ్చుట [౨౨] సుబుద్ధియు, రాజవైద్యుడును సారంగధరుని చూచుట [౨౩] సారంగధరుని మరణమునకై రాజును రత్నాంగియు దుఃఖించుట

ప్రతిపాద్యములను, వైషమ్యములను, స్వకపోలకల్పనలను, స్థాలీపులాకన్యాయమునమాత్రమే యీ వ్యాసమున చేర్కొనియున్నాను. అప్రధానములగునవి యిట్టివి పెక్కులు గలవు.

## నాటకకర్త పేర్కొనిన కారణములు

తాను చేసిన మార్పులకు క్రింది కారణములను ఆచార్యులవారు పేర్కొనియున్నారు.

౧. పద్యకావ్యములో ......... ...చిత్రాంగిని బెండ్లి [illegible] నాటకకర్త యిచ్చటుహారపడియున్నాడు. [illegible] రాజును చిత్రాంగిభార్య కాక, భోగకుటీర శిరోజా! [illegible] ,, వేనిపినతల్లి [illegible] [illegible] సారంగధరునితో [illegible] [illegible]

[illegible] సారంగధరుడును [illegible] ఈసందర్భమునుబట్టిచూడ చిత్రాంగికౌరాత్మ్యము [illegible] [illegible] రాజుభార్యయై గొప్పపదవినున్న యొక చెలి [illegible] [illegible]

[illegible] చిత్రాంగి, సారంగధరుడు, మొదలగు [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] [illegible] ,,అని యాచార్యులవారు [illegible] [illegible]

[illegible] ద్విపదకావ్యమునందు కథనుబట్టిచూడ రాజవేంద్రుడు సారంగధరుని కై కన్య నన్వేషించుటలో చిత్రాంగి [illegible] [illegible] దీనివలన రాజనరేంద్రుని కౌరాత్మ్య మెక్కుడుగా [illegible] [illegible] ........ ఈసందర్భములో బర్యాలోచించినయొక [illegible] సారంగధరునివివాహము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సారంగధరునకు [illegible] వివాహము చేసి, చిత్రాంగిని రాజుతా పెండ్లియాడుటయు...... [illegible] ఈకథవలన చిత్రాంగిమహాత్మ్యము [illegible] [illegible] చిత్రాంగిగుణమునకు వన్నె తెచ్చి, ఆచార్యులవారు [illegible] [illegible] రాజుగుణముచిత్రణమున కృతకృత్యులేమాత్రమైనది లోపవిచారణలో చర్చించెదను.

[3] ,,కథలో సారంగధరునికి శరపాదచ్ఛేదనమైనపిదప [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కథయందు నీతిని పట్టుదలగా కలిగించుట కౌధారమగుటంకేకయు నదియే యాదరింపబడినది.'' [illegible] [illegible] [illegible]

# గ్రంథ విమర్శనము

హంసతారావళి+లలితాశతక.

కవి విద్వాన్ సరిపల్లె విశ్వనాథశాస్త్రిగారు ఎం. ఏ. నిజాముకాలేజి హైదరాబాదు వెల ౪ అణాలు ప్రకాశకులు స్నేహలతా కవితాసంఘము కొల్హాపురము సంస్థానము.

ఈచిన్నగ్రంథమునకు వి. రామసుబ్బారాయుడుగారి యుపోద్ఘాతము కలదు. అందలి పరిచయము కవితాపరిశీలన తద్రచనాకారణములు తెలుపబడినవి. హంసతారావళి సుమారు ౫౦ పద్యములలోనున్నది. ప్రతిపద్యమును ,,మానసరాజహంస చనుమా విభువాకకు ప్రొద్దుగుంకెడిన్'' అనువాక్యముతో ముగింపబడినది. లలితాశతకము ,,లలితారమ్మక కాలయాపనము లేలా! రాజబింబాననా'' అను చతుష్పాదముతో ౧౦౦ పద్యములకు పైగా వ్రాయబడినది. ''మా'' '','' యతులతో అదేధోరణిగా ననేకపద్యములు వ్రాయుట చాల కష్టమైనపనియే అది పాండితీవిశేషమును చాటుచున్నది. అట్టిపాండిత్యముతోకూడిన నవ కవిత నిర్దుష్టముగానున్నను ఏలకో నొకపద్యమున నొకచిన్న తప్పున్నది. అంకితపద్యములో ''కేలు మోడ్చి యిడితమ్యోదు వారకాంకిక్'' అనచో ద్రుతము గానరాదు. కవిగారు యువకులు, ఉత్సాహమునకు కొదువలేదు. దినదినాభివృద్ధి గాంచుట కవకాశముకలదు. ఆధునిక సాంఘిక పరివర్తనమును గుర్తించి సంఘసముద్ధరణమునకు దోహదము నిచ్చు గ్రంథము వీరివలన సృష్టింపబడునని నాకు నమ్మకము గలదు.

శుద్ధాంధ్రనిర్వచన సత్యావివాహము.

కవి:-- జంగా హనుమయ్య చౌదరి, అష్టావధానిగారు. వీరులపాడు, నందిగామ తాలూకా [కృష్ణాజిల్లా] వెల ౮ అణాలు. క్యాలికో ౧౨ అణాలు, పుటలు ౧౪౦.

ఈగ్రంథమునుగురించిబ్రిటిషుఇండియాలో సుప్రసిద్ధ కవులందఱు ప్రశంసాపూర్వకముగ నభిప్రాయములనిచ్చియున్నారు. శుద్ధాంధ్రము లో గ్రంథములు వ్రాయకష్టము. వ్రాసి మెప్పించుట మఱియుకష్టము. అందులో నిర్వచనముగా వ్రాయుట కడుంగడుకష్టము. మొట్టమొదలు శుద్ధాంధ్ర దుగ్రంథరచన బాట చూపినది తెలగనార్యుడు నిజాంరాష్ట్రకవియే. తర్వాత కొందఱు వారిననుసరించిరి ఈకవికి మంచిపాండిత్యమేకాక కవితాధోరణియునలవడియున్నది, మచ్చునకొక్క పద్యము నుదహరింతుము.

"తెలతెలవారె తూర్పుదెస
తెమ్మెరమెల్లనవీచె బొచ్చెతి
వ్వెలసాబగంతయుండదిగె
[illegible] శ్యనుండి హో
కలకలలాడెనింప దొలుకర్ విను
జన్వరికౌన గ్రవపు[illegible]
[illegible]
గల్లుమటంగు[illegible]మేలొ[illegible]''

ఈపద్యములో ,,తెమ్మెర,, అనుచోట ,,తెమ్మెరలు,, అను నిత్య బహువచనమని మేమితలంచెదము.

ర. ,,సారంగధరుని శిక్షించినపిదప యాకాశవాణివలన చిత్రాంగిమర్మీతిరాజునకు తెలిసెనని కథలోనున్నది. ఇంతిలేకేనియున్న యాకాశవాణి సాహాయ్యమునాటకమునఁ గొనబడదయ్యె'' ఆకాశవాణి సాత్మ్యములేక కథానిర్వహణ మొనర్చుటకె నాటకకర్త తనసర్వశక్తి సామర్థ్యములను వినియోగించియున్నాడు. ఇందువలననే చిత్రాంగి సారంగధరునకు వ్రాసిన జాబును సృష్టింపవలసివచ్చెను.

(సశేషము)

## హితబోధ

(గాడేపల్లి వీరరాఘవశాస్త్రి, గద్వాలాస్థానకవి)

సీ. గద్వాలపురవర [illegible]
[illegible] దక్షాంగలక్ష్మి
కృష్ణరాయనృపు [illegible]
[illegible] హొంపగలడు
[illegible]
[illegible]
ఇంక గోపాల్ పేట [illegible]
[illegible]

గీ. అడుగుకొకయాశ్రితులుపుట్టి [illegible]
[illegible]
[illegible]
[illegible]

సీ. [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

గీ. [illegible] గద్వాలవాస్తు
[illegible]
[illegible]
[illegible]

సీ. [illegible]
[illegible]
కృష్ణరాయనృపు [illegible]
[illegible]
[illegible]
[illegible]
ఆస్థానకవులకై యాచార్యులకై
[illegible]

గీ. కొంచెమినిన్న మొన్నటి [illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible] విద్యావిహీనులకై గొప్పవిద్యాశాలలు [illegible] దేశీయులతో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మనసంస్థానము సర్వవిధముల [illegible] [illegible] [illegible] వినతులనొనర్చి ముక్తి నొసంగును!

ఇట్లు
ఆర్యవైశ్య సంఘము
గద్వాలు [illegible] దక్కన్.

## జాబులు

## ప్రాణరక్షణ గస్తీనిషాన్ ౫౩

గోలకొండపత్రిక సంపాదకార్యవర్యా!

ఈ గస్తీవిషయమున నా అభిప్రాయము చావా వెంకటకోటయ్యగారి దృష్టికి ఆశ్చర్యమే గాక నిజాం రాష్ట్రీయులెవరును తప్పనట్లు స్పష్టమైనది. నామకూన్యులకు కొంతియుక్తిగా తోచినది. సత్యమే వీరిహృదయమువంటి హృదయము గలవారు వప్పకుందురు యెన్నియో సభలయు కార్యసాఫల్య వేళల యెందరో వేరు ధర్మములవారి సహాయమున మృత్యుదేవతనోట ప్రవేశింపకున్న కాలమున, ప్రభుత్వమువారి దయచే నాయుమరలి భూనివాసులై సుఖముంచినట్లు తెలిసికొను ప్రాప్త మబ్బినదికాని యే ఆంధ్రప్రథమ ద్వితీయసభలు గాని, యే రాయబారవర్గము గాని యిట్టి ప్రాణాంతకమగు రక్షణమున తోడ్పడి పుణ్యము గట్టుకొనినట్లు వినుదశలభించలేదు. నిష్పక్షపాతముగా, నిష్కళంక హృదయపూర్వకముగా, యీ గస్తీ మన మెవరు సభలకుగాని, ఉత్సవములకుగాని తోరినట్లో, భంగము కలుగనట్టి వరమిమ్మనదియేయని తలంచెను. ఈ గస్తీకరుణలేక జరుగుసభలు ఉత్సవములు చాలావరకు యిక్కట్టుల పాలగుననుట నిర్వివాదాంశమనియే, నా నమ్మకము, శెట్టిగారికి. పదిమందితో చాటయందుండక ఒంటరిగా అడవిమధ్య దిక్కుగానక నివసించిన ౫. ని ౫౩ తో నుండుటకు భయమింతేనిలేదని నామకూన్యుల ౫ వ సంచికలోని ఆలోచన సు. ఘు. వ. శ్రీ నిజాం ప్రభువరేణ్యుల గొప్పరాజ్య పరిపాలనమున వేనవేలు ప్రజలతో తనశక్తిని ప్రచారముజేయు యీగస్తీకి నిక్కలేదనుట యెట్లో పాఠకు లూహింతురు గాక! మరియు నామకూన్యులు ౬ వ సంచికలో చావా వెంకటకోటయ్యగారివలె ౫. ని ౫౩ రద్దుకావలయునను అభిప్రాయము జ్ఞాపక సభ జరుపుటయుండను ప్రభుత్వాధికారులకు తెలియజేసిన ప్రభుత్వమువారు ప్రజాశాంతికి భంగము లేకుండా గా పాడకలయునను వీరి హృదయముచే వీరెక్కడైన ఉత్సవములయందో సభలయందో కాలవశాత్తున ప్రత్యక్షముగు ప్రాణాంతకబాధల ననుభవించియుండిరో లేక ఇట్టి ఘోరవార్తలు వినియుండిరోయను సంశయము ఉద్భవించుచున్నది. ఏదియెట్లున్నను పై గస్తీదయతో సభలు, ఉత్సవములెల్ల జయమందును గాక!

బసవలింగం శెట్టి

## తృతీయ ఆంధ్రమహాసభ

౧.

గోలకొండపత్రికా సంపాదకులకు.

మహాశయా!

గోలకొండపత్రిక (సంపుటము ౯ సంచిక ౧౯)లో ఆంధ్రమహాసభ విషయమై శ్రీయుత గంగరాజ రఘునాధరావుగారు చేసిన సూచన ఎంతయు ప్రశంసనీయము. హైదరాబాదు నిజాంరాష్ట్రాంధ్ర భాగమునకంతయు మధ్యస్థలము. ఏ ప్రాంతమువారైనను వ్యయప్రయాసములులేక రాగలరు. నగరము కాబట్టి ఆహ్వానసంఘము వారు భోజన భాజనములకై విశేషముగ శ్రమపడి ఏర్పాట్లు గావించవలసినలేదు, సభజరుగు స్థలమునకై వెదకులాడ పనియుండదు. నగరవాసులకు, ఆంధ్రులందరు, నిజాం బ్రిటిషు భేదములేక పాల్గొందురు. సభజయప్రదముగా జరుగగలదు.

ఇక అధ్యక్షులవిషయమై సూచన వారుచేసిన సూచన ఆమోదార్హమైనది. శ్రీయుత రంగారెడ్డిగారినిగాని, వారి సుగుణములగాని ఎరుగని యాంధ్రుడుండడు.

కాబట్టి అన్నివిధముల అనుకూలముగానున్న శ్రీ రఘునాధరావుగారి సూచనను అందరామోదింతురని నమ్ముచున్నాను. తామీవిషయమై తమ యభిప్రాయమును, సంపాదకీయముద్వారా తెల్పెదరని నా విశ్వాసము.

ఇట్లు
ఒక ఆంధ్రుడు.

వినతి

మహారాజశ్రీ గోలకొండపత్రిక సంపాదకుల సముఖమునకు ఆర్యవర్యా,

మూడుసంవత్సరముల కాలానంతరము నేడుమరల నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ యెచట సమావేశపరుపబడియును? ఎవరి యాజమాన్యమున జరుపబడియునను ప్రశ్నలు బయలుదేరినవి. ఎచట జరుపబడియునను విషయమును గురించి ఆంధ్రజనకేంద్ర సంఘమువారు నిర్ణయించుకొని యుందురనియే నేను విశ్వసించుచున్నాను. ఏలయన తృతీయాంధ్రమహాసభ ఇదివరకే పూర్వమే కొల్లాపురము (మహబూబునగరము జిల్లా) నందు జరుపుటకు నిర్ణయింపబడి యుండెను. ఆహ్వానసంఘముకూడ యేర్పరుపబడెను. వారి ఆహ్వానసంఘాధ్యక్షులగు శ్రీయుత వరసరాజాగారి నిరంతరాభిమాన కారణము, వారు కృషిచేసి మహాసభ వ్యయములకగు మొత్తము వసూలుచేయబడెనని యిదివరకే తెలిసినవిషయము. ఈ మొత్తము సంఖ్యను తెలుపగోరుచు నాంధ్ర జనకేంద్ర సంఘ కార్యదర్శులు తమపత్రికారాజమునందు పలుసారు లాహ్వానసంఘమును ప్రోత్సహించిరి. కాని యేకారణమువలనో నట్టిలెక్కల నాహ్వానసంఘమువారు ప్రకటింప సాహసించలేదు. ఇప్పుడు ఆహ్వానసంఘమువారు యీ ధనవివరములను ప్రకటించి పూర్వ నిర్ణయస్థలమునందు మహాసభ సమావేశమును గావింతుమని ప్రకటించుట సమంజసము. లేకున్నచో అలంపూరు తాలూకాలోని నేదోముఖ్య గ్రామవాసులు ఆంధ్ర మహాసభవారి నాహ్వానించిరని ప్రతీతగలదు. ఆ గ్రామము కొల్లాపురమునకు సమీపమున నదేగలదని తెలియుచున్నది. ఈ యాహ్వానసంఘమువారే తమ నిర్ణీతస్థలమునందే కారణమునైన సమావేశ పరుపజాలకుండెడిచో నచట సమావేశ పరచుటకు కృషిసలుపుట యుక్తము. కావున యీ రెండు స్థలములందే నెచటనైన సమావేశము జరుగుట నిర్ణయించుటకు ఆంధ్ర జనకేంద్ర సంఘమువారు ప్రయత్నింతురు గాక!

### అధ్యక్షులెవరు?

ఇక రెండవ విషయము అధ్యక్షుని యెన్నిక ఇది అన్నిటికంటెను ముఖ్యమైన విషయము. ఏలన ఒకమహాసభ కధ్యక్షుని నెన్నుకొనుటలో దేశీయులు తమ విశాలభావములను గనుపరుపవలసి యుండును. ప్రప్రథమమున, చిరకాలమునుండియు నిజాం రాష్ట్రాంధ్రుల యేకైక నాయకత్వ భారమును వహించియున్న శ్రీ మాడపాటి హనుమంతరావుగారి నధ్యక్షులుగా నెన్నికొనెడిచో బాగుండునని యూహించితిని. కాని ఆలోచించగా వీరు యధ్యక్షులై కావించు కార్యముకంటె యథాప్రకారము కార్యదర్శులై యుండి చేయు ఘనకార్యములే యుత్కృష్టములై యుండునని తెలెను. కొందరు ప్రముఖులు మా స్థలమునందుఖమున శ్రీ పులిజాల రంగరావుగారి పేర్కొనిరి. వీరు యీపదవి కర్హులేకాని దేవరకొండ యాహ్వాన సంఘాధ్యక్షులు వీరేయైయుండిరి. అప్పుడే వీరి యుపదేశరత్నములను ఆంధ్రులు వినియున్నారు. కాన మరెవరినైన యెన్నికొనుట బాగు. నిజాంరాష్ట్ర ప్రముఖులలో డాక్టరు ముత్యాల గోవిందరాజులు నాయుడుగారు ముఖ్యులైయున్నారు. వీరు ఆంధ్ర భాషాభిమానులు. నిరంతరము ప్రజాహిత కార్యములందు కృషిసలుపువారు. వీరేకాక వీరికుటుంబము కూడ దేశహిత కార్యములందు కాలమును వినియోగించుచున్నదని ప్రత్యేకముగా చెప్పవలసిన యవసరములేదు. విశేషముగా బాగదుట (అనగా ఆంధ్రులను ఆంధ్రులే ప్రశంసించుట) అత్మ ప్రశంసయగును వీరి ప్రాముఖ్యతను, విజ్ఞానమును. దృష్టియందుంచుకొనియే కొలదికాలమునకు పూర్వమే ఆంధ్రదేశమునందు సమావేశపరుపబడిన అఖిలభారత ఆయుర్వేద మహాసభ కధ్యక్షులుగా నెన్నుకొనిరి. అప్పుడు వారి యమూల్యాభిప్రాయము పలువురచే ప్రశంసింపబడెను. ఈ యన్ని కారణములచేతను శ్రీ నాయుడుగారు నిజాం రాష్ట్రాంధ్ర మహాసభ కధ్యక్షులుగా నెన్నికొనబడుట కర్హులైయున్నారు. రాష్ట్రీయాంధ్రులు నా యభిప్రాయముతో యేకీభవింతురని నమ్ముచున్నాను.

౧౦-౯-౪౩ | ‘ఒక ఆంధ్రుడు’

### పండితులసలహా కావలెను

‘హిందువులపండుగలు’ అనుగ్రంధమున దూర్వాష్టమివిషయము పాఠకులకు ప్రతాదరణులకు సందేహము బాధించుచున్నది. కావున తెలియజేసినయెడల యుక్తము, పండితులవలన తెలియపరచ గోరెదను, భాద్రపద శు॥ నాడు రోహిణీయుండుట తటస్థించను, అట్టియెడ దూర్వాష్టమియని యది పేర్కొనబడెను, కావున శుద్ధాశుద్ధము నిర్ణయించి తెలుపవగు ఇంతియే విజ్ఞప్తి.

ఇట్లు
బి. వి. రాజేశ్వర్ సిద్ధాంతి
[illegible]

౯—౪—౧౯౩౮

## జీవహింస

**“అహింసా పరమోధర్మః”**

**“ఆత్మవత్సర్వభూతాని”**

హింసచేయకుండుటయే శ్రేష్ఠమైన ధర్మమనియు, సకల భూతములను తనవలె చూడవలెననియు, శాస్త్రములు ఘోషించుచుండి అందుకు బద్ధవిరుద్ధముగా యిక్కాలమున పామరజనులేగాక, విద్యాధికులును ద్విజులమని చెప్పుకొనెడివారును ప్రాణులవలి కాని ఘోర జీవహింసను రహస్యముగాచేయుటయు ప్రోత్సహించుటయు గలదు. ఏటేట అమ్మవారి పండుగపేరిట పవిత్రమగు దేవాలయముల యెదుట కసాయివారి కమేలలోవలె నోరులేని పశువులను మేకలను, గొర్రెలను, దున్నపోతులను బట్టి కరకర తెగనరికి అపవిత్ర మొనర్చుచుండుట మనకును మనమతమునకేగాక మన దేశమునకుగూడ మహాకళంకమును తలవంపును తోచుచున్నదియైయున్నది. ఈ భయంకర దురాచారము ప్రతిసంవత్సరము విధిగా తప్పనిసరిగా జరుగుట పరిపాటియైనది. ఈ జీవహింసాపరుల ఉద్దేశ్యమేమి? అమ్మవారికి నిర్దోషులగు జంతువులను బలియొసంగిన వారి యీప్సితము లీడేరుననియు వారుకోరిన కోరికలు నెరవేరుననియు వారికిరానున్న ఆపదలనుండి ఆ జగజ్జనని కాపాడునని యేకదా. అహా! యేమి? వీరి అవివేకము! జగన్మాతయగు ఆ మహాతల్లికి జగత్తులో నివసించు ప్రతిప్రాణియు బిడ్డలేకదా! తనబిడ్డను తన కండ్లయెదుట కత్తితో కరకర కోయుచుండుట జూచి, ఆమె సహించునా! దయాదాక్షిణ్యములేక కటికవారలై అసహాయులైన జంతువులను క్రూరముగా హింసించినందులకు ఆమె దుఃఖించి వీరిని సర్వనాశనము చేయకుండునా? నిరపరాధులైన అదీనజంతువులను యిటుల హింసించుటకే భగవంతుడు జ్ఞానమొసగక యుండకపోవునా, లేదా వీరికి కూడా పశుజన్మ మొసంగినను మిగుల బాగుగా నుండెడిది. చూచుడు వీరివాదమే సరియైనదగుచో, ఆపశువులు సంతసముగా, బుద్ధిపూర్వకముగా తమంతట ఆవే తీసుకొనిపోవువారికంటె ముందే సరసరబోయి, అమ్మవారియెదుట నిలువబడి, తమను తెగనరుకుమని సమ్మతిజూపవలెనుగదా!! అటులగాక బలియొసంగుటకు యీడ్చుకొని బోవునపుడు అవి స్వతంత్రముగా నడువక, యెప్పుడు వెనుకంజవేయుచు, కేకలిడుచు, వాటి అయిష్టత ప్రకటించుచుండును. కనుక భగవంతుడు వాటిని కోయుటకే పుట్టించెననుట కేవలము పిచ్చి. దనియెడల మీకు నిజముగు భక్తి కలదేని మీ ప్రియమైన బిడ్డలగాని, మీరుగాని బలియైనచో జగన్మాత మిగుల సంతసించును? మీకోర్కెలీడేర్చును. మీ స్థిరమైన భక్తి వెల్లడియగును? అదియునుగాక యెవరేని స్ఫోటకవ్యాధి తగిలినచో మాంసాహారులు సహితము మాంసమును మాని యెటుల అమ్మవారికి జడిసి వ్యాధిసోకిన వారియెడల పరిశుభ్రత పాటించెదరో అటులనే యెల్లప్పుడును అదేవిధముగా జీవహింసకు విముఖులై తలంచి దానిని మానివేయుడు. దీనినిబట్టి జీవహింస దూష్యమని మనకు బోధపడుటలేదా? ఇంతకంటెను జీవహింస కూడదని చెప్పుటకు వేరునిదర్శనము కావలయునా? జీవహింసచేత అమ్మవారు కటాక్షించుటకుమారుగా కోపించి యెల్లప్పుడు వీరి నాశనమే కోరును. సాధారణముగా ఒకతల్లి తనయెదుట తనచిన్నబిడ్డను పెద్దబిడ్డ కొట్టినయెడల తల్లి తనపెద్దబిడ్డను కొట్టి చిన్నబిడ్డను ఓదార్చును. అటులనే అమ్మవారును పశువధచేయువారిని ప్రేమించుటకు బదులు ద్వేషించును. ప్రేమించి కరుణించుననుట వట్టిభ్రమ. ఇంతియేగాక యీలాటి దురాచారముల నవలంబించుటచేతనే మనము సర్వవిధముల దుర్దశను అనుభవించుచున్నాము. ఎనలేనికష్టముల బొందుచున్నాము. కోట్లకొలది జీవములను తుదముట్టించు మహాఘోరపాపము పూరకపోవునా? ఎప్పుడును మనలను వెన్నంటియే యుండును. జీవహింస యిప్పుడు క్రొత్తగావచ్చినదా? పూర్వమునుంచి మనపెద్దలుచేసినదేగదా? యని కొందరు విద్యావిహీనులు వాదించెదరు. ఇది వారి అవివేకమునే వెల్లడించుచున్నది కాని బుద్ధికుశలతను చాటుటలేదు. పూర్వుల యాచారములకును, మన యాచారములకును భూమ్యాకాశములకున్నంత భేదమున్నది, కాలము మారినట్లు మనముకూడా మారవలయునుగదా! కాలప్రవాహమునకు యెదురీదగలమా? అంతియెగాక పూర్వమునుంచి యున్న నొక దురాచారము విషయములో మనముకూడా మన తెలివిని వుపయోగించి తర్వాత ఒప్పిన నేకదా ఆచరించవలసినది! భగవంతుడు మనకు పశుత్వములకంటె జ్ఞానము నధికముగా ప్రసాదించియున్నాడు. అట్టిజ్ఞానమును సద్వినియోగ మొనర్పవలెనా? లేదా అంధప్రాయులమై పశుతుల్యముగా మూఢాచారముల అవలంబించదగునా? ఈకారణముచేతనే మనము మూఢులమనియు, విద్యావిహీనులమనియు, అనాగరికులమనియు అన్యమతస్థులచేతను అన్యదేశీయులచేతను, దూషింపబడుచు పరిహాసపాత్రులమగుచున్నాము. కావున ఓ దేశీయసోదర సోదరీమణులారా, యీ జీవహింసను మానుడు. ఇతరులచేత మాన్పించుడు. అల్పబుద్ధియైడి, అధికబుద్ధి సదహో

[illegible]

# సంస్థాన వార్తలు

## రాంపూరులో కాల్పుల విచారణ కమిటీ నివేదిక

### కాల్పుల సమర్థనము

జూను ౧౯౩౪ తేదీ జరిగిన రాంపూరు కాల్పులను గురించి మనోవిచారణకమిటీవారు తమ నివేదికను ప్రకటించిరి. రాంపూరు అడ్మినిస్ట్రేషను కౌన్సిలువారు నివేదికను గూర్చి విచారించుచున్నారు, నివేదికపై వారుచేయుచుత్తరువులు త్వరలో తెలుపబడగలవు.

నివేదిక ప్రకారము [౧] మిరుపత్రులవారు నాసంఘటనమునుగూర్చి చెప్పుదానిలో ఎట్టి వ్యత్యాసములేదు

[౨] జూను ౧౯౩౪ తేదిని ౫ గంటని అరెస్టుచేసినప్పుడు పోలీసువారెవ్వరిని కొట్టలేదు.

[౩] ఆహారలతులో నిర్బంధించిన తంగురును తర్వాత రక్షింపబడిరని తలచుట కవకాశములేదు

[౪] ప్రజలురాళ్లువేయుట కారంభించిన తరువాతగాని పోలీసువారు కాల్పుల ప్రారంభింపలేదు.

[౫] ప్రజలు తుపాకుల నుపయోగించిరని పోలీసువారు చెప్పినమాట నిజముకాదు

[౬] ప్రజలంతచేయుటకు కారణము పరిస్థితులు మించిపోవునంతవరకు పోలీసుడిప్యూటీ సూపరింటెండెంటు ఊరకుండుటయే.

[౭] అట్టుపోలీసువారూరకుండుట ప్రభుత్వముసెడిభక్తిలేక కాదు తగినశిక్షణ వారికిలేకపోవుటయే కారణము.

[౮] కాల్పులు సమర్థనీయములే

[౯] కాల్పులు క్రమప్రకారము జరుగకుండుటచే అనేకమూర్లు కాల్పులవలసివచ్చెను. కాని కలిగినవష్టము క్రమప్రకారము తుపాకులగురిపెట్టి ఒక్కమారు కాల్చియుండినచో నెంతనష్టము చేకూరియుండెడిదో అంతకంటె నెక్కువకాదు. కాల్పులవలన నొకడుమరణించెను. ఇద్దరికి బలమైన గాయములు తగిలెను. వారిలో నొకడభివృద్ధిచెందుచున్నాడు. రామందిరాంపూరు అస్పత్రిలోను, ఇద్దరు మూరాదాబాదు ఆసుపత్రిలోను చిన్నగాయములకై ప్రవేశ పెట్టబడిరి. కొంతమంది భీతిచే తమకు తగిలినగాయములను బయటికి చూపకుండ నుండియుండవచ్చును.

౧౦. డిప్యూటీ ఇన్స్పెక్టరుజనరలును, కెంప్ గారిచ్చటికి వచ్చినతరువాత అతికష్టపరిస్థితులలో ప్రశంసనీయముగ పనిచేసిరి.

## ధార్ సంస్థానములో ఆయుధోపయోగ నిర్బంధములు

ధార్ సంస్థానములో ఆయుధముల నుపయోగముకు, సంస్థానములోనికి ఆయుధములయొక్కయు, మందుపామగ్రి యొక్కయు దిగుమతిని నిర్బంధించుచు ఆ సంస్థాన ప్రభుత్వమువారు శాసనము నొకదానిని గావించినారు.

## కచ్ సంస్థానములో ఒకజాగీర్దారునికి నిర్బంధము

కచ్ సంస్థానములో ధాముస సింగ్రింజితు జాగీర్దారుడు ఆసంబియా లోని ప్రజలను అధికముగా బాధించుచున్నాడని తెలియుగా, కచ్ పరిషత్తుయొక్క అధ్యక్షుడగు ముల్ల్రాజ కర్సన్దాసు; సంస్థానాధికారుల కావిషయమును తెలియజేసెను. ఇప్పుడు ఆజాగీర్దారునికి, సంస్థానప్రభుత్వమువారు, మరల మరియొకవిధముగ ఉత్తరువుచేయబడునంతవరకు అతడు భుజానగరముదాటి ఎక్కడికిపోరాదని హుకుమిచ్చినారు. ఆసంబియాలో శాంతము గానున్నదట.

## నవనగరు సంస్థానమునకు రేడియో ఇన్స్టిట్యూటు

నవనగరు సంస్థానప్రభువగు జంసాహెబ్ గారు తమ రాష్ట్రమునకు రేడియో ఇన్స్టిట్యూటు స్థాపించుటకైరు ౧౦౦౦౦౦ లను మంజూరుచేసినారు. ఇంతకాలమువరకు నవనగరు ప్రజలు [illegible] పాటన్నావరకు పోవలసి వచ్చుచుండెను.

## జునాగాడ్ సంస్థానములో దిగుమతిపన్ను

జునాగాడ్ సంస్థానములోనికి విదేశవస్తువులు మిక్కుటముగా దిగుమతిచేయబడుచు, జునాగాడు రాష్ట్రములో చేయబడువస్తువుల అమ్మకమును పడగొట్టుచుండుటతో అంతకంటె చాలతక్కువధరలకు అమ్మబడుచుండుటచేత ఆసంస్థానముయొక్క దివాను వీరాల కముగా తమ రాష్ట్రములోనికి కథము వాడకేపులగుండా విదేశీసరకు రాకుండ వెలుపటి సూటికి ౫ వంతున దిగుమతిపన్నును ఈ జూలై ౧వ తారీఖునుంచి అమలుపరచినారు.

## సంస్థానప్రజలు—కాంగ్రేసు

### మహాత్ముని అభిప్రాయమునకు వ్యతిరేకాభిప్రాయము

కచ్ సంస్థాన ప్రజామహాసభాధ్యక్షుడగు ముల్రాజు కర్సన్దాస్ గారు క్రిందివిధముగ ప్రకటన చేయుచున్నారు,—

„కాంగ్రేసుసంస్థాన రాజకీయములనుదూరముగా తొలగియుండవలెననెడి మహాత్ముని అభిప్రాయమును ఒప్పుకొనను, రాజోభ్యూపాదమరేషను ఇప్పటి తెల్లపత్రపు విధానమెక్కుకొరకు మా పై మాకిష్టముకొనుచున్నను. క్రోమపదుచో, భారతీయ సంస్థానములలో కుప్పరిపాలనమునకు అది తావొసంగినదగును. అందువలన పూర్వగాలపు నిరంకశపాలనయు మధ్యకాలపు మూఢమతవిశ్వాసము, ధనమదాంధుల అధికారపు చెలాయింపులు పునరుజ్జీవితములగును. మరియు ఇండియా అంతటను స్వాతంత్ర్యము అభివృద్ధిచెందుటకు రాజకీయభయము అందువలన ఏర్పడగలదు

ఈభయమును ఎదుర్కొనుటకై అభివృద్ధిమార్గమునవుండు అన్ని సంఘములును, అందరువ్యక్తులును తమతమశక్తులతో ఏకముకావలెను ఈభయమును ఎదిరించుటయందు కాంగ్రేసు అగ్రస్థానము వహించియున్నది కాబట్టి అభివృద్ధిస్వాతంత్ర్యము అనుగోరు ప్రతివారును కాంగ్రేసువారెత్తిన ధ్వజము ననుసరించుచుండవలెను.”

### మహాత్మునికి కేల్కారుగారి రెండవజాబు

సంస్థానములలో కాంగ్రెసుచేయవలసియున్న గూర్చి మహాత్ముడొసంగిన అభిప్రాయము పూనాలో సంస్థానప్రజలవిధుల లో కలవరమును అసంతృప్తిని కలిగించినది ఈకారణముచే యన్. సి. కేల్కారుగారు మహాత్మునికి మరియొక జాబువ్రాసినారు. మహాత్ముని అభిప్రాయము యుక్తాయుక్తము గాలేదని వారుచెప్పుచున్నారు అందువల్ల కాంగ్రేసు వర్కింగు కమిటీలో మహాత్ముడు తన అభిప్రాయమును తీర్మానరూపముగా ఆమోదింపచేసి తర్వాత దానిని అఖిలఇండియా కాంగ్రేసుకమిటీలో ఆమోదించిన తర్వాత భారతజాతీయ కాంగ్రేసు సమావేశములో దానిని చర్చించుటకు మహాత్ముడు ఏర్పాట్లు చేయవలయునని యన్.సి. కేల్కారుగారు కోరుచున్నారు.

## బరోడా

ప్రభుత్వాధికారులను ప్రజలు విని ప్రతినిధుల నర్పించుట మంచిపద్ధతి కావున తలచి బరోడా ప్రభుత్వమువారు ప్రభుత్వాధికారులనుపన ప్రతినిధుల నియమించరాదని ఆజ్ఞయిచ్చినారు.

ఇటీవలను బరోడాలో విద్యావిధానముగూర్చి విచారణ చేయుటకై ప్రభుత్వమువారు లిటర్ హాన్సగారి అధ్యక్షత్వమున నొకకమిటీ నేర్పాటు చేసియుండిరి. ఆకమిటీయొక్క సిఫారసులను పరిశీలించి ప్రభుత్వమువారు తమ ఆజ్ఞలను జారీచేసినారు. ఆయాజ్ఞలప్రకారము విద్యావిధానములోనున్న అనేకఅంశములలో క్రిందియంశములును గలవు.—

౧ గ్రామపాఠశాలలలో వ్యవసాయమునకు ఎక్కువగా అనుకూలించు విద్య.

౨. సంస్థానములో బాలబాలికలకు నిర్బంధముగా చదువుకొనవలసినకాలము ౭ఏండ్లనుండి ౧౨ ఏండ్లవరకుఅని ఏర్పరచుట. ౩. సెలవులు ఆయా స్థలములలో వివిధములగు అవసరములనుబట్టి ఏర్పరచుట ౪. ప్రస్తుతము ఉండు ప్రాథమిక పాఠశాలలను యిప్పటికంటె బాగుచేయుటకు సలహానిచ్చుటకై ఒకకమిటీనేర్పరచుట ౫. అందరు విద్యార్థులకును వ్యాయామవిద్యను, కళావిద్యను నిర్బంధముచేయుట ౬. నిమ్నజాతి విద్యార్థులకు ఉచితభోజన, పుస్తకములను, ఉచితజీతములను యిచ్చుట ౭. క్రొత్తబోధనా పద్ధతులను పరీక్షించుట.


# ఆంధ్రయిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్ బందరు

## స్థాపితము ౧౯౨౫

కొలది సంవత్సరములలోనే అద్భుతమగు అభివృద్ధిగాంచిన సంస్థ

౧౯ 33 లో జరిగిన వ్యాపారము ... ౧౯౪౨౦౦

సాలీనా ఆదాయము ... ... 3 లక్షలు

భీమానిధి ... ... ... ౭ లక్షలు

మితవ్యయము నిర్దుష్టపరిపాలన మాకంపెనీయొక్క ముఖ్యలక్షణములు

సాలీనాచెల్లించు ప్రీమియములపై నూటికి రు ౨—౮—౦ మినహాయింపు

రద్దయినపట్టాలు బాకీలుపడిన ప్రీమియములు చెల్లించవలసిన అవసరంలేకుండగా తిరిగి అమలులోనికి తెచ్చుట మొదలగు అనేక సౌకర్యములు గలవు

మొదటి వాల్యుయేషనులోనే సాలుకు ౧౦౦౦కి రు ౧౨లు బోనసు పంచబడినది

అన్నిచోట్లను మంచికమిషనుకై పలుకుబడిగల ఏజంట్లుకావలెను

వివరములకు:— యు. మంగయ్య బి. ఏ., బి. ఎల్. కార్యదర్శి.

# ది జనరల్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్, అజ్మీర్.

ఈ క్రింది సంఖ్యలే మాస్థితిని తెలుపగలవు.

అమలులోనుండు భీమామొత్తము —రూ ౨౨౫౦౦౦౦౦ | సంవత్సరాదాయము — రు ౧౪౦౦౦౦౦
పెట్టుబడిలోనున్న ఫండు— ,, ౫౦౦౦౦౦౦ | చెల్లించి వేయబడిన క్లెయములు — ౨౫౦౦౦౦౦

౧౯33 వాల్యుయేషన్ సంవత్సరపు బోనసు

( ఇదివరలో చెల్లించినది )

## సంవత్సరమునకు వేయింటికి ౨౨౪

యొక్క దిగు... రోజుల తర్వాత ముదు పాలసీయొక్క ౧౨ ... ఎన్నోనెలలు దా... సంభవించుటకు పూర్వ... పనుండుట ... సకు దాని ఫలిత ... కొలుకు కాను అనిసేమ సకు

భీమాచేయుటకును ఏజెన్సీతీసుకొనుటకును ఇంతకంటె మంచిజీవిత భీమా... కావలెను. దరఖాస్తులను క్రింది అడ్రసుకు పంపుడు:—

ఎస్. ఆర్. సర్దేశాయి చీఫ్ యేజంట్ ౧౯౯ గిర్గాం రోడ్డు, బొంబాయి నెం. ౪

(లేదా)

ఎస్. టి. కృష్ణ జా... ౧౫౭౩, రసిడెన్సీ ఏ. నూరాని

# గోలకొండ కవుల సంచిక

## దీపావళీ పుష్పము

హి. ఘ. వ నిజాంప్రభువరేణ్యుల పాలనలోని ఆంధ్రప్రాంతము పూర్వకాలమునుండియు ఆంధ్రభాషామతల్లి విహారరంగస్థలమై యొప్పారుచున్నది. బమ్మెరపోతన, విద్యానాథుడు, పాల్కురికి సోమనాథుడు మొదలగు కవిసింహులు ఈ ప్రాంతమునందు వాఙ్మయక్షేత్రమునందు కృషిసల్పి అజరామరకీర్తిఫలమును గడించిన మహనీయులు. ఇప్పటికిని సంస్కృతాంధ్రములందు విశేషపాండితీప్రభావసంపన్నులై, దివ్యప్రబంధరచనాధురంధరులై వెలసిన మహనీయులు ఈప్రాంతమునందు తండోపతండములుగ గలరు. కాని, వీరందరును పల్లెటూళ్లనివాసులు. ప్రకాశ్యప్రచారమేలేని మారుమూలలనున్న వీరు తమ అభిరుచులననుసరించియు, తమకానందము కలిగించియు వాఙ్మయ కృషిసల్పుచుండుటయేగాని, ఆధునిక పద్ధతులననుసరించి ప్రచారము చేసికొనుటయు, చేయించుకొనుటయు నెఱుగరు. అందుచేత "నిజాంరాష్ట్రమునందు ఆంధ్రకవులే శూన్యము" పండితులులేరు. అని పలువురు భ్రమప్రమాదములకు లోనగుటలో నాశ్చర్యమేమియులేదు! ( ఇచ్చట ఆంధ్రకవులు శూన్యమను నభిప్రాయము నిటీవల నొకవిద్యాధికుడు కడుసాహసముతో ప్రకటించెను. చూ. గోలకొండ[illegible] సంవత్సరాదిసంచిక పుట ౨౬ )

గోలకొండపత్రిక ఆంధ్రులవిజ్ఞానమునకై కృషిసల్పుచుండుట మా పత్రికాపాఠకులకు విదితమైనవిషయము. [illegible] విచిత్రోద్యమములకు దోహదమొనర్చుటయే మాయాశయము. కావున [illegible] ఇచ్చటి యాంధ్రకవుల ప్రజ్ఞాపాండితీ విభవములను ప్రచారముచేయుటయు, బయటివారికీవిషయమునగల భ్రమను నివారించుటయు, పరమకర్తవ్యముగా భావించి "గోలకొండకవుల సంచిక" యను నామకరణముతో పుస్తకరూపమున ప్రత్యేక సంపుటము వెలువరచుటకు నిశ్చయించుకొన్నాము. ఇది గోలకొండపత్రిక "దీపావళిపుష్పము" గా ప్రకటితము గాగలదు. నిజామురాష్ట్రములోని ఆంధ్రులగు సంస్కృతాంధ్రపండితుల కవితావిలాసము లిందు ప్రకటింపబడును.

ఈ విషయమునందు దీక్రిందివిషయములను గమనించవలెను:—

౧ కవి నిస్సంశయముగా నిజాంరాష్ట్రవాసియై యుండవలయును.

౨. సంచికలో పద్యములు మాత్రమే ప్రకటింపబడును.

౩. ప్రతికవియు సంస్కృతమునందైనను, ఆంధ్రమునందైనను లేక రెంటియందైనను రచన గావింపవచ్చును.

౪ విషయము వర్ణనాంశమైనచో ౫ పద్యములలోను, కథాంశమైనచో ౧౦౦ చరణములలో నుండవలయును.

౫. కవి రచించిన ముద్రితాముద్రిత గ్రంథముల పట్టీ నీయవలయును. (ముద్రితగ్రంథముల ప్రతి కార్యాలయమునకు బంపిన స్వీకృతి ప్రకటింపబడును.

౬. పద్యముల నిప్పటినుండికూడ పంపుచుండవలెను. శ్రావణ మాసానంతరము వచ్చినపద్యములను ప్రకటింపజాలము.

౭. భావకవితకూడ గైకొనబడును

౮. ౧౩౦౦ ఫసలి నుండి యుండు కవులను ఆధునికులనుగా నిర్ణయించినారము. కావున నెవ్వరేని ౧౩౦౦ ఫసలీ తర్వాత గతించినయెడ నాకవి బంధుమిత్రులు అతడురచించియుండిన పద్యములను పంపగలరు.

ఈ విషయమునుగూర్చి కవులందరకును ప్రత్యేకాహ్వానములు పంపుటకు మా అపరిచితి కొంత ఆటంకముగా నుండగలదు కావున పత్రికాపాఠకులు మా యీ ప్రయత్నమును తమ మిత్రులగు కవులకు దెలిపి వారిని ప్రోత్సహింపవలయునని వారిని గోరుచున్నాము. నిజాంరాష్ట్రాంధ్రకవులీ తరుణమును గైకొని ఉత్సాహముతో తోడ్పడి మా ప్రయత్నమును ఫలప్రదము గావింపవలయుని ప్రార్థించుచున్నాము.

నిజాంరాష్ట్రకవులు తమ వృత్తాంతమును వ్రాయుట చాలముఖ్యము. అయినను అనేకులు వ్రాయనందున దయచేసి తమ పద్యములవెంట ఈ క్రింది ఫారమును పూర్తిచేసి పంపగలరు.

౧. పేరు

౨. జననము వయస్సు


౩. విలాసము

౪. బిరుదులు—ఉన్నచో

౫. కవి ముద్రిత గ్రంథములు

౬. అముద్రిత గ్రంథములు

౭. వంశ వృత్తాంతము ( తమ పూర్వులలో కవులుండిన వారి విషయము )




### ఆంధ్రులకు

సౌకర్యములు గల హోటళ్లు నగరమున లేని లోపమును తీర్చుటకు మాత్రమే ఈ హోటలు స్థాపింపబడినది. కులీనులగు శ్రీవైష్ణవుల వంటకము, శుచియును రుచియునుగల పాకము. ధారాళముగా వెలుతురు, గాలివచ్చు విశాలమగు గదులు. నగరమధ్యమునందుండుటచే ఆఫీసులకును కాలేజీలకును సమీపముగల అందుబాటులో గలదు.

శ్రీవైష్ణవ (నూతన) హోటల్
అంతు రామచంద్రరావుగారి బంగ్లా
గౌలిగూడెము చమన్. హైదరాబాదు, [దక్కన్]

## బజారు ధరలు.

(కొటారుఫులమ్ద్యవరవయ్య ఉస్న్ గారంజ
12—7—1934

| | | రు | అ |
|---|---|---|---|
| | వల్లా 1 కి | రు | అ |
| గోధుమలు.—జెలాల్య | మొ | 13 | 4 |
| బియ్యము:—దొడ్డవి | మొ | 10 | 8 |
| | వరకు | 11 | 8 |
| ,, నానకరాంలు కొత్తవి | మొ | 12 | 12 |
| | వరకు | 13 | 8 |
| డిటో పాతవి | | 13 | 0 |
| | వరకు | 13 | 8 |
| ,, క్రిచిసాంబారులు కొత్తవి | | 13 | 0 |
| డిటో పాతవి | | 14 | 0 |
| | వరకు | 15 | 0 |
| ,, రామసాగరాలు } కొత్తవి | మొ | 12 | 4 |
| డిటో } | వరకు | 12 | 14 |
| కందులు | పెద్దవి | 10 | 8 |
| | చిన్నవి | 10 | 0 |
| కందిపప్పు } పెద్ద | మొ | 14 | 8 |
| } | వరకు | 14 | 12 |
| } చిన్నవి | మొ | 13 | 12 |
| } | వరకు | 14 | 0 |
| పచ్చపెసలు | | 9 | 0 |
| | వరకు | 9 | 4 |
| పెసలపప్పు | | 14 | 0 |
| | వరకు | 14 | 8 |
| వల్లపెసలు | | 6 | 8 |
| మినుములు | | 7 | 12 |
| | వరకు | 8 | 0 |
| మినపపప్పు | | 14 | 8 |
| ఉలవలు | | 5 | 0 |
| జొన్నలు | | 9 | 6 |
| శిరిపెనగలు | | 12 | 0 |
| | వరకు | 12 | 8 |
| పుప్పు | | 12 | 0 |
| తవుడు | | 3 | 0 |
| | వరకు | 3 | 8 |
| పత్తిగింజలు | | 6 | 0 |
| | వరకు. | 6 | 4 |
| అలచందలు | | 9 | 8 |
| అనుములు | | 8 | 0 |
| బటానాలు | | 8 | 8 |
| బెల్లము } | మొ | 20 | 0 |
| } | వరకు | 21 | 0 |
| ఎఱ్ఱచక్కెర } | మొ | 20 | 0 |
| } | వరకు | | |
| వేరుసెనగగింజలు | | 9 | 4 |
| పసుపు | | 15 | 0 |
| మిరపకాయలు | మొ | 55 | 0 |
| | వరకు | 65 | 0 |
| చింతపండు | | 7 | 0 |
| | వరకు | [illegible] | 8 |
| మెంతులుమంచివి 16 సేర్లకు | | 1 | 12 |
| అల్లం 12 సేర్లకు | | 2 | 4 |
| | వరకు | 2 | 8 |
| వేరుసెనగనూనె | | 2 | 1 |
| నెయ్యి | మొ | 58 | 0 |
| తెల్లగడ్డలు | మొ | 2 | 0 |
| ఎఱ్ఱగడ్డలు | [illegible] | | 0 |


# ZANDU Pharmaceutical Works Ltd. Bombay

## జాండూవారి సుప్రసిద్ధ ఆయుర్వేదౌషధములకై

అఖిల భారత ఆయుర్వేద ప్రదర్శనములలో సువర్ణపతకములు బహూమానింపబడినవి.

అన్ని రకముల ఔషధములు. గొప్పగా యంత్రములచేత సిద్ధపరుపబడుచున్న ఈ ఔషధములు భారత దేశమం దంతటను బహుళముగా వాడబడుచున్నవి

### ద్రాక్షాసవము

నరములకు బలమిచ్చు రుచిగలపానీయము శ్వాసకోశములకు బలమిచ్చి దగ్గు ఆయాసము మలబద్ధము తొలగించును. ప్రేగులయొక్క అలవాటులను తొలగించును.

౧౪ ఔను బి. జి. రు ౨-౦-౦
౧ ఔను బి. జి. రు ౧-౯-౦
౪ ఔను బి. జి. రు ౦-౧౪-౦




### మలేరియా మిక్శ్చర్

చలివిడుపు జ్వరములకు గొప్పనివారిణి కడుపులో జ్వరబిళ్లలను పోగొట్టును, ప్రతిఖురాకును గుణమివ్వగలదని గ్యారంటీ నిచ్చుమందు.

౧ బుడ్డి బి. జి. ౦-౧౩-౦
వి. పి. ఛార్జీలు ప్రత్యేకము.

### కేసరీ జీవన్

దుర్బలుల పాలిటి కల్పవృక్షము వీర్యమును పుష్టిపరచి బలమును ఉత్సాహమును జేయును పత్యములేనిమందు క్షయ మొదలగు వ్యాధులకు అద్భుతనివారిణి.

౧ ఔను బి. జి. రు. ౫-౦-౦ ౪ ఔను బి. జి. రు. ౨-౧౨-౦ ౦|౦ ఔను బి. జి. రు. ౧-౯-౦

ఏజంట్లు:— డోండ్రే బద్రర్సు — కింగ్ అండ్ కంపెనీ
రెసిడెన్సి — అఫ్జల్‌గంజు హైదరాబాదు

సోల్ ఏజంట్లు:— ... ... డి. జె. కారెక్ అండ్ కో
జేమ్సురోడ్డు, సికింద్రాబాదు.





AMIN'S Anti-Pyorrhoea DENTAL CREAM

### ఆంటిపయోరియా డెంటల్ క్రీము సర్టిఫికేటు

యస్. ఏ. నూరాని
C/o గులాంఅలీ నూరాని అండుకో,
సొలిసిటర్లు,

తామరింద్ హౌసు
తామరిండు లేన్ ఫోర్టు
బొంబాయి
౨-౨ ఫిబ్రవరి ౧౯౩౪

నా ప్రియమిత్రునికి రషీద్ బాయ్‌కి

కొంతకాలమునుండి నా కొడుకు స్పాంజివంటి పంటి చిగుళ్లతో బాధపడుచుండెను నా నివసించు చెడినస్థితిలో యుండెను బొంబాయిలో కొందరు గొప్ప దంతవైద్యులు పయోరియాలో ఏదో ఒకదానిని తలచి చాలాకాలము చికిత్సచేసిరి దంతములయొక్కయు, చిగుళ్లయొక్కయు బాధ ఏమాత్రము తగ్గకుండుటచే అతని ఆరోగ్యము చెడెను అతని నోరు దుర్వాసన కొట్టుచుండుటచే కొన్ని సమయములలో అతనివద్ద కూర్చుండుటకుగూడ కష్టమగుచుండెను చేసిబాధపడుచున్న కొంతకాలము క్రిందట మీరు తెలిపియుండిన మీ సూచనప్రకారము నాకొడుకు „అమీనా యాంటిపయోరియా డెంటల్ క్రీము"ను ఉపయోగించునట్లు చేసితిని రెండుమూడు రోజులు ఉపయోగించగానే నాకొడుకుయొక్క చిగుళ్లు చాలవరకు బాగైనట్లు కనబడెను, ఆరోగ్య వర్చస్సుకూడ ఏర్పడెను దుర్వాసన పోయెను ౧౫ రోజుల తర్వాత ఆబాధ చాలావరకు నివృత్తించెను నాకు యిదిచాలా ఆశ్చర్యకరముగా నుండెను ఆ డెంటల్ క్రీమును మరియొక ౧౫ రోజులు ఉపయోగించిన తర్వాత నాకుమారునికి పూర్తిగా వ్యాధి నివారణమయ్యెను. అది మొదలుకొని ఎన్నో నెలలు దాటిపోయినవి ఇంతవరకు ఆబాధ మరల ఏరూపముననుగాని తిరిగి రాలేదు అతనికి మొదట దంతవ్యాధి సంభవించుటకు పూర్వము యుండిన ఆరోగ్యము తిరిగి చేకూరెను ఇంతవరకు నేను సమస్త ౧౫ పూర్తిగా పరీక్షించి యుండుటచే మీకు దాని ఫలితమును చెప్పుటయు, మీకు కృతజ్ఞత వెల్లడించుటయు నా విధియని తలచితిని ఈలాటు ప్రకటనకొరకు కాదు అని నేను మీకు చెప్పవలసిన అవసరము ఉండదు.

కృతజ్ఞుడను
మీ విశ్వాస పాత్రుడగు
దస్తఖతు॥ యస్. ఏ. నూరాని

గోలకొండ పత్రిక
(శోభానామ సం॥ ఆషాఢశు॥ ౫
సోమవారము

## మనరాష్ట్రమందు ఆయుర్వేద స్థానము

మనరాష్ట్రపు౧౩౫౧వ ఫసలీపరిపాలనానివేదిక ప్రకారముపబ్లిక్ హెల్తు, శానిటేషనులకు మొత్తము రూ ౨౧౩౬౦౫౨ లు వ్యయము చేయబడెను. అందులో శానిటేషనకు రూ ౨౬౨౧౧౧ లు ఖర్చయ్యెను. మిగత పబ్లిక్ హెల్తుకేకదా ఇందులో ఇంగ్లీషు, యూనాని, ఆయుర్వేదములు చేరియున్నవి. ఇంగ్లీషువైద్యముపై రూ౧౭౨౧౫౧౦లు వ్యయపరుచబడినట్లు కనబడుచున్నది మిగతి రూ ౧౯౫౨౬లు యూనాని, ఆయుర్వేద శాఖలకనియేకదా అర్థము. ఇందులో యూనానిశాఖపై౧౯౫౨౬లు ఖర్చుచేయబడినపట ఇంక ఆయుర్వేదమునకై ఖర్చుచేయబడినది ఎంత? ౧౩౫౦ వ ఫసలీ నివేదిక ప్రకారము పబ్లిక్ హెల్తు శాఖకు రూ౧౭౭౫౧౦౦ ఖర్చైవుండగా అందులో ౧౭౨౯౬౭ లు ఆంగ్లేయ వైద్యముపై వ్యయమయ్యెను. మిగత రూ౨౬౫౬౩౩ లలో యూనానికి రూ౧౫౯౦౨౩ పోను రూ ౧౧౯౬౧ లు ఆయుర్వేదమునకు వ్యయము చేయబడినట్లున్నది. ఇదేలెక్కన చూచినచో ౧౩౫౧ వ ఫ. లో ఆయుర్వేద శాఖపై రూ ౬౬౯౬౬లు ఖర్చుఅయినట్లువున్నది. దేశీయప్రభుత్వముగానుండి దేశీయ వైద్యములలో నొకటియగుఆయుర్వేదముయెడ ఈఅస్థిరభావమేలనో?

బహుశా ౧౩౫౧ ఫసలీకి పరిపాలనా నివేదికలోయూనాని ఆయుర్వేదములకై అయినవ్యయమును తెలుపు అంకెలో పొరపాటేమైన యుండవచ్చునా? ౧౩౫౦వ ఫ. నివేదికలో,౧౩౫౧వఫ.నివేదికలోను యూనానీఆయుర్వేదశాఖలను రెంటిని పేర్కొనుచు, వాటికి యింతఖర్చైనది అని చెప్పినప్పుడు ఆయుర్వేదమునకు కొంతమైనఖర్చై యుండునని ఎవరుగాని అనుకొనుటకుఅవకాశ ముండునుగదా! అయినను ౧౩౫౧ఫ. కి లెక్కవేసిచూడగా ఆయుర్వేదానికై ఏమియు ఖర్చుకాలేదని కనబడుచున్నదే, అదిగాక్కు ౧౩౫౦ లో ఆయుర్వేదానికి రూ ౬౬౯౬౬లు ఖర్చైనది, ౧౩౫౧లో రూ ౧౧౯౬౧ ల వరకు పెరిగి, ౧౩౫౧ వ ఫసలీలో పూజ్యముగానుండుటకు కారణమేమో? ఈ నివేదికలలో యూనాని ఆయుర్వేదములను కలిపి ఒకటేలెక్కల నిచ్చుచున్నారు.ప్రత్యేకముగా,రాష్ట్రమందు ఎంతమంది ఆయుర్వేదము నాశ్రయించుచున్నారు, ఆశ్రయించినవారిలో ఎంతమంది లాభముపొందుచున్నారు, ఎన్ని ఆయుర్వేద సంస్థలకు ప్రభుత్వసహాయము ఎంతకలదు? అనువివరములు తెల్పి యుండినచో నిజస్థితిసంపూర్ణముగా బాధిగా తెలిసికొనుటకు వీలుండెడిది.

యూనానిని ఆయుర్వేదమును మన పరిపాలకులచే తగినంత అభిమానింపబడుచుండుట లేదని చెప్పవచ్చును. ధీనికిబహుశా ఆయుర్వేదము చక్కగా పనిచేయజాలదను పరభిప్రాయము కారణమై యుండవచ్చును అయితే ఆయుర్వేదము పరిపాలకుల అభిమానమును పొందుచున్న ఇతరరాష్ట్రములలో ఫలితమును చూచినచో ఇట్టి అభిప్రాయము తొలగగలదు

ఇపుడు బ్రిటిషుఇండియాలోని ఆంధ్రదేశములో కొన్ని స్థానికసంస్థలు ఆంగ్లేయవైద్యమును మానుకొనిఆయుర్వేద యూనాని వైద్యములనుమాత్రమే స్వీకరించుటవలన లాభమును జూచుచున్నట్లు మేమెరుగుదుము. గతసంచికలో తిరువాన్కూరు సంస్థానమందు, ఆయుర్వేదశాఖయొక్క రిపోర్టుప్రకారము, చికిత్స పొందుటకై వచ్చిన ౧౭౫౬౯౩ నుండి రోగులలో ౧౭౦౯౧౫ మందికి నెలలోపుగా నే రోగము కుదిరియుండెననియు, తక్కినవారికి మూడునెలలలోగా కుదిరెననియు తెలియుచున్నది ఆయుర్వేద చికిత్సావిధానమవలంబింపబడిన అన్ని చోట్లలోను సాధారణముగా నిదేవిజయము కానబడుచున్నది

కాబట్టి ఆయుర్వేద విధానము తృప్తికరమైనది కాదని కొందరుచేయు ఆక్షేపణ న్యాయమైనది గాదు శాస్త్రమును చక్కగా అభ్యసించి నైపుణ్యముతో చికిత్సచేయగల ఆయుర్వేదవేత్తలకు ఆదరణ చక్కగా నున్నచో ప్రస్తుతను ఆంగ్లేయవైద్యముకంటె చౌకగా ఆయుర్వేదము తృప్తికర ఫలితము నీయగలదు. ముఖ్యముగా, మనదేశమందు జిల్లాలలోపల వైద్య సౌకర్యములులేని గ్రామములకు వైద్యసౌకర్యములను యుపుడేర్పరుచవలయునన్న ఆయుర్వేద విధానమవలంబించుటలో ఖర్చుతక్కువయు, లాభమెక్కువయు ఉండునని మావిశ్వాసము ఇందులో ఇంకొకటిగూడ గలదు. గ్రామములలోను, చాలవఱకు పట్టణములలోను ఆయుర్వేదమందు విశ్వాసముగలవారు అధికసంఖ్యాకులుందురు. వైద్యమందు విశ్వాసము ఎంతో పనిచేయుననునది నేటి శాస్త్రవేత్తలందరు అంగీకరించు విషయమే త్వరలో మనరాష్ట్రమందు జిల్లాలలోని దూరగ్రామములకు వైద్యసౌకర్యములను ఏర్పరచక తప్పదు ప్రభుత్వమువారును ఈవిషయమై ఆలోచన చేయుచున్నట్లు తెలియుచున్నది. కాబట్టి ప్రభుత్వమువారు తలచుచో, ఆయుర్వేదము సంపూర్ణ పూర్వవికాసమును తిరిగి పొందునట్లు చేయుటకు సమయము త్వరలో రాగలదు అయితే ప్రభుత్వమువారిందుకు తోడ్పడెదరా?

## మఱియొక శుభవార్త

ప్రజాపక్ష విద్యామహాసభను ఔరంగాబాదులో జరుపుటకు మ. ఘ. వ. నిజాంప్రభుత్వమువారు అనుమతి నొసగినట్లు ఒక స్థానికపత్రికకు తెలియుచున్నది ఈవార్త, నిజమేయైనచో, ఆంధ్రమహాసభను జరుపుకొనుటకు ప్రభుత్వానుమతి ఈయబడినదనువార్త వెంటనే వచ్చినదగుటచే ప్రజల సంతోషమునుమూడింతలుగా ద్విగుణీకృతము చేయగలదు. ఈప్రజాపక్షవిద్యామహాసభయొక్క మొదటి రెండుసమావేశములును హైదరాబాదునగరములో జరిగియుండెను. కాని తర్వాత తృతీయమహాసభ, తృతీయాంధ్రమహాసభవలెనే, గస్తీనిషాన్ ౫౩ కు గురియై అయిదేండ్లనుండి ఆగియుండెను. ద్వితీయాంధ్ర మహాసభ ౧౩౪౦ లో కూడా జరిగియుండినది మన ప్రభుత్వమువారి గస్తీనిషాన్ ౫౩ విధానములో ఈసడలింపు బ్రిటిషుయిండియాలో నిర్బంధ విధానమందు సడలింపుయొక్క ప్రతిబింబమా ఏమా అని అనిపించుచున్నది స్వతంత్రమైన అభిప్రాయపు మార్పు అయినచో స్థిరమైన సంతోషమునకు అవకాశముగలదు.

## తృతీయాంధ్రమహాసభా సమావేశము ఖమ్మంమెట్టులో ఆహ్వానసంఘ మేర్పడుట

ఖమ్మంమెట్టు 7—10—43

ది. 7-10-43. మ. రా. శ్రీ. వేముగంటి రామకిషన్ రావు వకీలుగారిస్వగృహమందు పలువురు ఆంధ్రమహాసభను ఆహ్వానించు ఆలోచన జరిపిరి. ఆహ్వానసంఘము స్థాపించినారట. ౧౫-౧౦-౪౩ వెళ్లినట్లు ఆహ్వానలేఖలు బయలుదేరునని వింటున్నాము కార్యక్రమము ఆరంభించినారు. చందాలు ప్రోగుఅగుచున్నవని విన్నాము. ఇట్టిమహోన్నతమైనకార్యమును మ రా శ్రీ. రామకిషన్ రావుగారు శ్రద్ధవహించి కార్యమారంభించినందులకెంతయు కృతజ్ఞులము.

మేము ఎన్నడేని ఖమ్మంలో ఇట్టిమహాసభ జరుగునని తలచియుండలేదు. మాఖమ్మంనకు నెమ్మదిగ అమవసిదారి పట్టినది. నెల వెలుగున యుంచినాడు నక్షత్రమండలి మధ్య నెలవెలుగు ప్రకాశదినములు ముందున్నవి. చుట్టు నక్షత్రములు వెలుగుచుండ మధ్య తన సంపూర్ణ ప్రకాశముతో వెన్నెల రోజు ఎప్పుడు ప్రకాశించునో యని యెదురుచూచుచున్నాము. అయినను ఆరంభించిన కార్యము చాలా పెద్దది గనుక రాజశ్రీగారికి యువకులు, వర్తకులు, రైతుసోదరులు, తదితరులు తమ శక్తికొలది సహాయపడి సభను జయప్రదముగా ముగించెదరని ప్రార్థించుచున్నాము.

ఇట్లు
(పురవాసి)

(ప్రత్యేక విలేఖరి)

తృతీయాంధ్రమహాసభను ఖమ్మంమెట్టులో జరుపుటకుస్థానిక ప్రముఖులును, ప్రజాహిత సమితి (కొదుమూరు)సభ్యులును ఆలోచించుచున్నట్లు తెలియుచున్నది.

### అవ్వల్ హాల్కా ప్రాతినిధ్యమును పేష్కట్టు

నవాబు పంషీరుజంగు బహదరుగారు ,అవ్వల్ హాల్కా చేరూశాయొక్క సభ్యతను నవాబు బహదరుయార్జంగు బహదరుగారిపేర పేదిరి

### మల్లానాసిద్దిఖ దీన్దారు నగరముచేర్చుట్లు

పీరు మెనల్దారు, కర్నూలు, ప్రాంతముల తిరిగి మొన్నటి గురువారము పట్టణమేతెంచిరి

## స్థానిక వార్తలు

రూ ౩ ల వజీఫా

శ్రీ. శ్రీ. మహబూబు యాన్సర్ సాహెబు అహలకారు, మొ శహదె హైదాన్యగారిభార్యకు, నెలకు ౩ రూ లు వజీఫా మంజూరి గావించుటకు సర్. మిహా రాజబహాదరు గారు అంగీకరించిరి.

## వాలాయెషాన్ మొఅజ్జంజా బహాదరు

ఇటలీ శిల్పనైపుణ్యమును మెచ్చుట

మొన్న మొఅజంజా బహాదరుగారు, సంగెమిర్మర్ప్రదర్శనమును గాంచిరి. ఇటలి శిల్పకారుడగు మిస్టరుయూగోమూర్ట్యగారి కళానైపుణ్యమును గాంచివారు మెచ్చుకొనిరి

పురపాలకసంఘ సభ్యతను వదలుట

మాల్వీ మహమ్మదు మిర్జా సాహెబి ఎ., ఎల్ ఎల్. బి కొన్ని గృహసంబంధములగు కారణములవల్ల, పురపాలకసంఘసభ్యత (మెంబర్‌షిప్)ను వీడుచు తన సహోద్యోగులందరికి కృతజ్ఞత తెలుపుచున్నారని తెలిసినది.

నివర్గ్యాటాకీ ప్రారంభోత్సవము

౩౧ షహరెవరు రోజున, నివర్గ్యా టాకీసినిమా ప్రారంభింపబడినది. పెక్కు గొప్పగొప్ప ఉద్యోగులు ఆహ్వానింపబడిరి. అందు ముఖ్యముగా పేర్కొనదగినవారు రాజా బహాదుర్ వెంకట రామారెడ్డి సరస్సుభాను స్పెషల్ ఆఫీసరుగారు మాల్వీ మహమూదలీ, నాయబు కోత్వాలుగారు నవాబు కైఫ్యారుజంగు బహాదరుగారు

బెల్జియం దేశమునుండివచ్చిన భవన నిర్మాణ నిపుణుడు

ఔరంగాబాదు తామీరాతి స్కీములో సలహా

బెల్జియందేశపు ప్రసిద్ధ భవననిర్మాణ నిపుణుడగు మిస్టర్ అర్నాల్డ్ గ్యాజపర్ హైదరాబాదువచ్చి ప్రభుత్వపు అతిథి భవనము గెస్టుహౌసులో బసగావించినారు. ఔరంగాబాదు, వగైరాల, తామీరాతి స్కీములలో అభిప్రాయము తెలిసికొనుటకు వీరిని రప్పించినటుల తెలియుచున్నది.

రాజా ధన్రాజగిర్జీగారు

శ్రీశ్రీ మైసూరు మహారాజాగారి జన్మదినోత్సవ సందర్భమున మైసూరుకేగిన రాజా ధన్రాజ గిర్జిగారు జులై ౧౫ వ తేదీన హైదరాబాదు చేరుకొనిరి

క్రొత్తరకపు మోటారుబస్సులు

కొలది రోజులలో, హైదరాబాదు సికింద్రాబాదు మధ్యనడచుచున్న ప్రస్తుత బస్సులుగాక, వేరే మోటారుబస్సులు తెప్పింపబడుననియు, అందు దాదాపు ౩౦ మంది పట్టునంతటి వైశాల్యము ఉండుననియు తెలియుచున్నది.

హాల్ఖ జిం గుర్తు రాట్నము

హాల్ఖ జిం, తరపునుండి పురపాలకసంఘ సభ్యులగు నాసర్ వాయర్ జాగీరాదుగారు, రాట్నము (చర్ఖా) ను తన సుస్థిగా వీర్పరచుకొనినారు.

హజ్జ్

......యాత్రవహారీ మహాకమాసర్క్.....రి (మరకాఖు) కాది క్రొత్తనోటులవలన క్రిందివిషయము తెలియుచున్నది.

యాత్రహంపరిత్ర సందర్భమున, మక్కాపట్టినములో ....................................

...............................................వాజాకు పొందరు. ................................................ చదువునుపుస్తకములు.

మౌల్వీసజ్జాదఅలీగారు, ౧౦—౨—౩౭ రోజులు, మాల్వీషేఖు మహమూదుసిద్దిఖీగారు ౩—౮—౫—౭ రోజులు మాల్వీఅబ్దుర్రవూఫుగారు, ౩—౯—౯—౧౦ రోజులు

౧వనుండి ౧౧౫ర్బిసాని ౧౩౫౩హిజ్రీవరకు ప్రతిరోజు ప్రాతఃకాలము ౧౦ మండి ౧౨వరకు ప్రత్థరుగట్టీలో మాల్వీషైఖుల్ ఖలీల్ సా|| రహ్మా, గారిఉబిల్హాసాయంను అల జాజామౌలానాఆహామదు షైహుదీస సా|| నిదీఖ ఘాజలుగారు వాజు చేయుదురు

రెండు గంటలు నీరుఆగును

౧౧౩౫హ షెహరు ౧౨౮౩రోజు రాత్రి౧౦వుండి ౧౨వరకు సుల్తానుబజారుకొళాయిల నల్లాను నారాయణగూడ బాగుచేయుటచేత నిలురాదు” అని పురపాలక నరాజా దక్షరుబారు తెల్పుచున్నారు

ఉంగ్లాతు స్పెషల్ ఆఫీసరు తమపదవిని స్వీకరించనుండుట

ఖాలీజైనల్లాఉదీన, యెచ్ సి.ఎస్, స్పెషల్ ఆఫీసరు, ......గారు, సెలవుపైనుండి తమసదవి స్వీకరించెదరని తెలియుచున్నది


## కోత్వాలుగారికి ధన్యవాదములు

అంజుమన్ అఖోమునాటరఫునుండి నరమమహాకమా కోత్వాలిలో నవాబు రహామత్ యార్జంగు బహాదరుగారికి పుష్పమాలికలర్పింపబడి ధన్యవాదము లొసగబడెను తమ జాతియవాద్యములతో సలాము నొసగినతర్వాత అంజుమన్ అధ్యక్షుడు ఇట్లు ఉపన్యసించెను . ..... ప్రభుత్వముగారు కోత్వాలువంటి గొప్పయుద్యోగము పై అన్ని శాఖలకు ...... భవశాలిని నియమించినాడు. మరియు పేదప్రజల్ను, రాజభక్తి గలవారు, వీరికి దేవుడు ఆయురారోగ్యము లొసగుగాక,,

అంత నవాబు కోత్వాలుగారు కృతజ్ఞతను తెల్పుచు. దేవునికృపచేత న్యాయదరిక యు నామార్గులకు దక్షిణకత్తెనుండగలరు,, అని నుడివిరి

## సర్దార్ వల్లభాయి పటేలుగారి విడుదల

### బొంబాయిలో స్వాగతసమయమున జనసమ్మర్దము



జులై ౧౪ వ తేది ఉదయము ౯ గంటలకు సర్దారు వల్లభాయ్ పటేలుగారు నాసిక్ చెఱసాలనుండి విడుదలచేయబడిరి ౧౩ వ తేది సాయంకాలము 1 చెఱసాలనుండి విడుదలచేయబడిరి. ౧౩ వ తేది సాయంకాలము చెఱసాలవద్దకు పటేలుగారి సహాయుడు దయాభాయ్ యున్ను, కూతురు మణిబేనున్న పోయిచూచి ‘నద్దరు పటేలుగారు ముక్కు బాధతో బాధపడుచున్నట్లు మాత్రము తెలిసెనేగాని ఇంతత్వరలో విడుదల చేయబడునురను సమాచారము సూచనగానైనను తెలియదయ్యెను. వల్లభాయ్‌గారు తమకు వమసగా ఒక గంటకంటె ఎక్కువకాలము నిద్రపట్టుటలేదనియు, త్వరగా ఆపరేషను జరుగవలసియున్నదనియుచెప్పిరి కాబట్టి ఇంతత్వరలో విడుదల జరిగినవార్త వల్లభాయిగారి మిత్రులలో అపరిమితానందము కలిగించినది

సర్దారుగారు నాగపూరు యు క్స్ప్రెసులో సాయంకాలము ౬౯౦.౪౦ ని లకు బొంబాయిచేరిరి. అక్కడవారికి స్వాగతమిచ్చుటకై శ్రీ సరోజినీదేవి, వండితమాలవ్యా, ఆసిఫాలీ, భూలాభాయ్‌దేశాయ్ మొదలగువారు చేరియుండిరి రైల్వేప్లాటుఫారంమీదను స్టేషనువెలపలను జనులు మహా సమ్మర్దముగా ఒంటిగంటనుండియే క్రిక్కిరిసియుండిరి. వల్లభాయ్‌గారు రైలుదిగగానే ,,వల్లభాయ్‌పటేల్‌కీజేయ’’ అను ధ్వనులు మిన్నుముట్టెను సర్దారుగారిని చూచుటకై వారు దిగినచోటువద్దకు జనము త్రోసికొనివచ్చుటచే కొందరు కాళ్లక్రింద పడి నలిగిరి.

వల్లభాయ్‌గారు విడుదలయగుటచే మరల కాంగ్రెసు అధ్యక్షులైనారు. వారయిపుడు ముక్కుబాధచే ఆరోగ్యము చెడినందువలన కృశించియుండిరి. అయినను ఉత్సాహముతో నుండిరి. తమసోదర కాంగ్రెసుసభ్యులతోను మిత్రులతోను, ప్రశంసకులతోను సంభాషించినతర్వాత సర్దారుగారు బొంబాయిలో తమధరనవరు ,,శిరాంధపనము’’వను కొరుకోపోయిరి. త్వరలోవారు గాంధిమహాత్ముని కలిసికొనుటకై వెళ్లెదరని తెలియుచున్నది

పత్రికాప్రతినిధులు ప్రశ్నలవర్షము కురిపించ, కొన్నిటికివల్లభాయ్‌గారు ఓర్పుతో సమాధానమిచ్చి కొన్నింటిని చిఱునవ్వుతో త్రోసివేసిరి. ఆసోసియేటెడు ప్రెస్సు ప్రతినిధికి జవాబిచ్చుచు సర్దారుగారు యిపుడు ముఖ్యావసరము కాంగ్రెసువారిలో ఐకమత్యమనిచెప్పిరి

,,చిన్నవిబేధములకై కొట్లాడుటకిది సమయముకాదు. కాంగ్రెసును విశ్వసించి సర్వమునుధారపోసినవారికి మనవిభేదములవలన అన్యాయముకలుగును’’అని వారుచెప్పిరి.

కాంగ్రెసు శాసన సభలలో పాల్గొను విషయమును, గూర్చి తమఅభిప్రాయమునిచ్చుచు సర్దారుగారు తమ సొంత అభిప్రాయము శాసనసభాప్రవేశము నిరుపయోగి యేయని స్పష్టమైనను కాంగ్రెసుశాసనమునకు బద్ధుడనని చెప్పెను


## ప్రకటన


మా తాలూకా పెందుకోంచు రైసుమిల్లు సామానులు అనగా ౩ మార్షల్‌కంపెనీ హాల్లర్సు, షల్లరు, ఎలివేటర్లు వగైరాలు ది ౨౭—౭—౩౪ వ తారీఖున గుంటూరులో మా ఆఫీసువద్ద వేలం వేయబడును.

వివరములకు యీ క్రింది అడ్రసుకు వ్రాసి తెలుసుకోవలెను.

మేనేజింగు డైరెక్టరు,

గుంటూరు మర్చెంట్సు కాటన్ ప్రెస్ కంపెనీ లిమిటెడ్

గుంటూరు



## రాజా వేంకటరామారెడ్డి బహదరు

ఓ. బి. ఇ. గారికి

రెడ్డి వసతిగృహ విద్యార్థులు

సమర్పించిన

# అభినందనపత్రము.

పూజ్య మహాశయా!

నమస్కారములు, హృదయపూర్వక నమస్కారములు. దాదాపు అర్ధశతాబ్దమువఱకు అసమానప్రతిభతో రక్షక (పోలీసు) శాఖయందలి వివిధపదవులను, ముఖ్యముగా ౧౮ సంవత్సరములనుండి క్లిష్టబాధ్యతలుగల నగరపు కొత్వాలి పదవిని మహాఘనతవహించిన ప్రభునత్తమునకు ఆహ్లాదకరముగను, ప్రజలకు అనురంజకముగను, నిర్వహించి ఉపకారవేతనము (వజీఫా) పొందిన మీకు, మీకృపావిశేషమున ఆర్జించువిజ్ఞానమునకును, పొందుచున్న వికాసమునకును, యావజ్జీవము కృతజ్ఞతాబద్ధులమగు మేము, ఈసత్సందర్భమున అభినందనపత్రమును సమర్పించు గౌరవము గలుగజేసుకొనుచున్నాము.

దేశసేవాపరాయణా!

మాతృదేశమగు నీరాష్ట్రమునకు మీరుచేసిన సేవ యపారము. మీతోడ్పాటుపొందని సదుద్యమము లేదు. మీచేయూత బడయని విద్యాసంస్థలేదు. మీ సహాయసానుభూతుల నందని సద్వ్యవస్థలేదు. బ్రిటిషు ప్రభుత్వము మిమ్ముల ఓ. బి. ఇ బిరుదముచే సత్కరించెను. మన ప్రభువుగారికి మీయెడల గల విశ్వాసాతిశయమునకు, మీ నామము నలంకరించుచున్న రాజా బహాదురు బిరుదమే గాక, ఒకప్రక్క మీకు నుపకారవేతన మొసంగుచు, వేఱొకప్రక్క నరఫుఖాను ముబారకునందు ఉన్నత పదవి ననుగ్రహించి, శాసన సభయందును, పురపాలక సభయందును అనాథాలయమునందును, తదితర యుపసంఘముల యందును, మిమ్ము తమ ప్రతినిధిగా నియోగించుటయే ప్రబల నిదర్శనము.

స్వకులోద్ధారకా!

మీరు రెడ్డిసోదరులకు నిరుపమానమగు సహాయము చేసితి రనుటకంటె, రెడ్డి కులోద్ధరణమే మీ జీవితాదర్శ మనదగును. ఒకనాడు ప్రభువులై, ప్రభుభక్తి పరాయణులై, వీరులై, వీరజన పోషకులై, కవులై, కవిజనాశ్రయులై, చరిత్రకు వన్నెదెచ్చి, మాతృదేశమును తేజోవంతముగను, విజ్ఞానవంతముగను జేసి యలరిన రెడ్డికులజులు, కొండొకనాటికి, స్వతంత్రాభిలాషచే గాబోలు, గ్రామవాస మేర్పఱచుకొని అజ్ఞానాంధకార నిమగ్నులై, సంఘీభావ దూరులై, దుర్దశ జెందియుండుటను మొట్టమొదట పరికించినవారు మీరే. వారి పునరుద్ధరణమునకు సంకల్పించినవారు మీరే. కార్యారంభ మొనర్చినవారును మీరే నేడు వారియందు వ్యక్తమగుచున్న ప్రబోధ వికాసములు మీ ప్రయత్న ఫలితములే. రెడ్డి వసతిగృహము, రెడ్డిగ్రంథాలయము, దేశమునకును, సంఘమునకును, కాంతివంతమగు భవిష్యత్తును సమకూర్చగలవు.

విద్యార్థి తల్లిదండ్రుల?

పితృతుల్యా!

వసతిగృహవాసులమగు మాయెడ తొమ్ముపు నాదరణను మఱువబడునదికాదు. గ్రామములందు విద్యాసౌకర్యములులేక, నగరములందలి సంస్థల నుపయోగించుకొనుశక్తిసామర్థ్యములులేక, ఉన్నతవిద్యా దూరులగుచున్న విద్యార్థుల ఉపయోగార్థము, మీరు నవీనముగ నవలంబించిన వసతిగృహ పద్ధతివలన గ్రామవాసులయందు ఉన్నతవిద్యా వ్యాప్తికై యొక యుత్తమ మార్గ మేర్పడినది. నిరాధారులమగు మావిద్యాభివృద్ధికి, మీరుజేసిన సహాయ మపారము. చేయవలసినదికూడ యపారమేయని మామనవి. బాలికల వసతిగృహమునకు స్వంతభవనము నిర్మింపబడవలసియున్నది. స్త్రీల విద్యాభివృద్ధికై ప్రచండ ప్రయత్నము జరుగవలసి యున్నది మీరారంభించిన సంస్థలు చిరస్థాయులుగా నుండుటకు మూలధనము సేకరించవలసి యున్నది. కార్యశూరులగు తామీ మహదాశయము లను సాధించి, మీకీర్తిని యజరామర మొనరింతురుగాక. మీజీవితము తోడిసోదరులకు ఆదర్శప్రాయమై పఱగుగాక.

పరోపకార పారీణా!

ఈశ్వరుడు మీకు చిరాయువొసంగి, మీ సత్సంకల్పముల సిద్ధింపజేయుగాక. మీయందు మహోదారుడగు ప్రభువునకు గల విశ్వాస మచంచలమగుగాక. దేశీయుల భక్తిప్రేమలు మీయెడ దృఢతరములగుగాక. రెడ్డిసోదరులు మీ నాయకత్వముక్రింద క్రమాభివృద్ధిని జెందుదురుగాక. తథాస్తు.

ఇట్లు విన్నవించువిధేయులు,

భావసం॥ ఆషాఢశు॥ విదియ
( ౭ మహారేవ౹ ౧౩౫౩ ఫ )
రెడ్డిగ్రంథాలయ భవనము
సుల్తానుబజారు, హైదరాబాదు (దక్కన్)

రెడ్డి వసతిగృహ విద్యార్థులు
(భూత, వర్తమాన)

## స్థానిక వార్తలు

## యాదగిరిలో, కొళాయిలు విద్యుచ్ఛక్తి

యాదగిరియందు, కొలది రోజులలో విద్యుచ్ఛక్తి పవరుహౌజు స్థాపించి విద్యుచ్ఛక్తి దీపములు వెలిగింతురనియు, కొళాయిలుగూడ స్థాపించుటకు కొంతధనము మంజూరి చేయబడిన దనియు తెలియుచున్నది.

## క్రొత్తకొత్వాలుగారికి ధన్యవాదము

వరంగల్లులో సభ

అన్జుమన్ ఎశామతుల్ ఇస్లాము అధ్యక్షుని తరపునుండి, మౌలానా అబుల్ ఖైరుమహమ్మదు ఖేరుల్లాషా॥ గారి అధ్యక్షతలో, నవాబురహమత్ యార్జంగు బహద్దరుగారు కొత్వాలిపదవి పొందినందులకు, ధన్యవాదము లర్పించుటకై సభ యబడెను.

సభాధ్యక్షుడు, నవాబుగారి తండ్రియగు ౹ శే॥ ఖుద్రతుల్లాషా॥ దువ్వాను తాలుక్దారు (వరంగల్లు) గారిని పేర్కొనుచు వారిగుణగణము లను ఎంతేని పొగడిరి. వారు వరంగల్లువీడి ౩౦ వత్సరములైనను జ్ఞాపకమునకు వచ్చుచుందురు. ఏమనీనుగాని వారికృపకు పాత్రముగాక యుండలేదు. ఇస్లాములో నుండు ఎన్నో సుగుణము లున్నను ముస్లింసోదర సమానభావము ముఖ్యములైనవి. వీరిపుణ్యావిశేషమే సంతానమునకు వన్నెపెట్టినది. ఇపుడు రహమతు యార్జంగుగారికి ఇంతటిగొప్పపదవి దొరకినది వీరి పుణ్యావిశేషము వలననే. నవాబుగారి విద్యాభ్యాసకాలములో సుమారు ౧౦-౧౨ వత్సరములు ఇచటనే వారితండ్రికడ గడచినవి. వీరి ఇంతటి దర్జాను జూచి మాకునంతసము కలుగుచున్నది. గాన ధన్యవాదము లిచ్చుచున్నాము.

ఈసభయొక్క తీర్మానపు ప్రతినొకదాని నవాబుగారికి పంపుటకై, సభలో ఆమోదింపబడెను—వీరి ప్రతికష్టము తొలగిపోవుగాక! వీరుసర్వజన హితు లగుదురుగాక! అందుకు ఆయురారోగ్యములు బడయుదురుగాక'' అనిసభవారు అల్లాను ప్రార్థించిరి. వీరు ఇచట అందరితో మెప్పుపడయుచు అల్లాతోగూడ మెప్పువడయునటుల ఆశాసించిరి. తరువాత మ. ఘ. ప. ప్రభువుగారియొక్కయు, రాకుమారులయొక్కయు, ఆయురారోగ్యవృద్ధికై అల్లాను ప్రార్థించిరి.

## జనగామతాలూక పశువ్యాధులలో మునుగుచు తేలుచుండుట

(విలేఖరి)

జనగాం, ౮-౧౦-౪౩:—

ఈతాలూకా ప్రాంతము వేసవినుండి నేటికి పశువుల అంటువ్యాధులలో మునిగి తేలుచున్నది. [illegible] పశువులడాక్టరను, [illegible]

చేసినారు. వారివేతనము ౮౦ నుండి ౧౨౦ రూ. వరకుగలదు. వీరిపై తనిఖీ ఇన్స్పెక్టర్ ప్రతిజిల్లాకుఒకరుగలరు. వారికి నెల ౧కి ౧౫౦ నుండి ౨౦౦ రూ. వరకు వేతనముగలదు. నిజామత్ మహాకమ నాంపల్లి (హైద్రాబాద్) లో గలదు. సదరు దవాఖాన సీతారాంబాగ్‌లో గలదు. ప్రతి సంవత్సరము ఖర్చు ౫ లక్షల రూపాయలు పశువుల మందులవగైరాలకొరకు మంజూరీ అయినది. పెద్దరోగముకొరకు ఒకమందు ఇటీవలకనిపెట్టినారట. ఒక్కసారి టీకాలు తీసినయెడల ౧౦ సం॥ వరకు ఆరోగము రాదట. కనిష్టము ఒకవేయిపశువులకు ప్రతియూరిలో టీకాలు దీయించుటకు పోలీసుపటేల్ రిపోర్టు జేయుసయెడల డాక్టరువచ్చి ఆపని సేయునట. తక్కిన జబ్బవాపు గురుకురోగము మొదలగు రోగములన్నిటికి ౩ యేండ్లు టీకాలుదీసినయెడల ఆరోగము వాటికంటదట. ఈరోగములేగాక ప్రతిరోగముకు వారివద్ద మందుగలదట. నేనీవిషయము అందరికి వెల్లడించుచుండగా ఒకపశువుల డాక్టరుగారు బమ్మెరపాలకుర్తి, దడిదపల్లి, మరియు చినమడూరు, పెదమడూరు మొదలగు గ్రామాదులయందు దౌరాసేయుచు టీకాలుదీసినారు. కాని యేమిగుణము కాన్పించలేదనియు మరియు సివసత్తులచే, మంత్రతాంత్రడచే, చెల్లమందులచే క్రతులు బాగుచేయించుకొంటున్నారనియు చెప్పిరి. జనుల మూఢవిశ్వాసమో లేక డాక్టరుగారి నిర్లక్ష్యమో తెలియదు. పశువులకు ఒకదిక్కు అంటువ్యాధి, మేతలేదు రెండువారములనుండి విడువకుండా రాత్రింబగలు ఒకటే ముసురు. వ్యవసాయముపనికి మంచి సమయము. చెరువుకుంటలలోపలికి నీరురాకులేదు. వేసివ పునాస పైరులు జాలుబట్టిపోవుచున్నవి. రోజు అనేకపశువులు పనుకుచేమేతలేక రోగములచే చచ్చుచున్నవి. నోరులేని పశువులను, అజ్ఞానాంధకారములోనున్న వ్యవసాయకుల నుద్ధరించువారెవరైనగలరా?

## మశూచికా నివారణార్థము మరల పశువధ

[విలేఖరి]

షంషాబాదు జులై ౧౦

హైద్రాబాదు నగరమునకు ౧౮ మైళ్లదూరము దక్షిణములో షాయగా యిలాకాలోచేరిన మా షంషాబాదు పురమున నిన్నటిదినమున దేవీ పూజార్థము పశువధయే యొనర్చిరని దెలుపుటకెంతయు చింతిల్లుచున్నాడను. జీవరక్షాజ్ఞాన ప్రచారక మండలివారొనర్చిన దీక్షకృషిని త్రోసిపుచ్చి యీవిధముగా పశువధనే సలుపుదురని చాలామంది పురజనులు తలంచనేలేదు. పురజనులు నమ్మతించిన సాత్వికపూజనే యవలంబింతుము మాయడ్డంకు యేమియు లేదనిన గ్రామాధికారులు చందాలు నేడేల వారి సమిష్టి యభిమతమును ప్రత్యక్షముగ దీసికొనరైరో! గ్రామాధికారులు చందాలు వసూలుచేయునపుడు కూడా సాత్వికపూజయో లేక పశువధయో దెలుపకపోయిరి చందా పట్టీమీద చందారునుమును తామే వ్రాసి యాప్రైకము వసూలుచేసిన విధాన మపూర్వము. చందాపట్టి యొకటిగాగాకయనేకములుండుటచే వసూలైన మొత్తమింతయని నిర్ధారణగా జెప్ప సాహసింపను గాని యించుమించుగా [illegible] ౩౦౦ లుండునని తోచుచున్నది. ఇంగొకవిషయము. ఈపురవాసులగు శ్రీగజవాడ నారాయణ గుప్తగారిని చందానీయగోరుచు ఒక భటుని బంప వారుకొన్ని నారికేళముల నిచ్చిరి ఎందువలననోగాని శ్రీనారాయణ గుప్తగారి నారికేళములు నిరాకరింపబడినవి. ఇది చాలా వింతగానున్నది వాటిని తిరిగి పంపవలసినంత యగత్యమేల కలిగెనో వారికే యెఱుక, ఆ దేవికే యెరుక

మొదట దేవికిని గ్రామోద్యోగులకును జరిగిన సంధిమరతుల ననుసారము ఆదున్నపోతులను ౨౫ మేషములను ౧ బండి కల్లును ౧సల్లాయన్నమును నీయవలసి యుండెను. ఇవిగాక పురజనులు మ్రొక్కుకొనియుండిన పోతులును, మేకలును, కోళ్లును చాలాయుండెను. వాస్తవమున కన్నియు గలసినచో సుమారు నూరయ్యెడివి. కాని పూజయందు మాత్రము పురజనుల మ్రొక్కుబడుల తాలూకు నాలుపోతులున, మ్రొక్కుబడుల తాలూకుగాని, చందాధనముతో క్రయమునకు తెచ్చినవిగాని మొత్తము ౩౫ మేకలును వధింపబడినవి. గుడ్డిలో కొంతమెల్ల మేలన్నట్లు చందా వసూలుధన మెక్కువయున్నను పశువధమాత్రము కొలదిగనే జరిగినదని సంతసించితిని. ఇది నిజముగా నహింసాతత్వులకు జీవరక్షాజ్ఞాన ప్రచారక మండలివారికిని కొంత కన్నులు తుడిచిన ట్లుండెనని నేను యూహ జొడమెను గాని పూజానంతరము దేవీగారు తన రాయిభారియగు వేప్పురాలిద్వారా తెలియపర్చిన యసమ్మతిని వినినంతనే నొక్కసారి నాసంతసమంతయు బటాపంచలై మరల పశువధ జరుగునను భయము నన్నావేశించినది. ఇంతలో నేనైపుననుండియో గాని యొకమహాభక్తాగ్రేసరశిఖామణిః తెలియవచ్చెదా? తన యసమ్మతిని తెలిపినదనిన యూ మొతప్పేమి' సంధిమరతుప్రకారము ఉదున్నపోతులను ౨౫ మేకలను సరిగా ముట్టకుండినపుడుడసమ్మతిని జూపక సమ్మతినిజూపునా' యనుపలుకును నాకు వినవచ్చెను ఈపలుకులు నాభయమును మరింత బలపర్చినవి. ఇంతలో గ్రామోద్యోగుల రాయబారులు విశ్వప్రయత్నములొనర్చి తుదకు దేవీగారి రాయబారికొక గద్వాలచీర నరటుగట్టి రాజీ కుదుర్చునరికి క్రిందిగ్రుడ్డు మీదికివచ్చెను. రాయభారము నడుపుటయందు వీరినేర్పులో శతాంశమైనను పాండవ రాయబారియగు శ్రీకృష్ణునికున్నచో కురుక్షేత్ర సంగ్రామమే జరుగకుండెడిదిగాదా! ఇప్పుడునాకు గతజలసేతుబంధనమేల.

ఏదియెటులున్నను గ్రామోద్యోగులు మాత్రము సంధిమరతులప్రకార మున్నపశువులను వధింపక వారికొక కొలది ప్రయత్నించి పశువధ తగ్గించినందుకు కొంతయు నభినందింతును. చారిని సర్వేశ్వరుడు చిరంజీవులుగా జేసి యెల్లప్పుడు సౌఖ్యములతో తులతూగునటుల జేయుగాక.

గ్రామాధికారులు చందాసొమ్మమైన మిగిలినచో శిథిలమైయున్న దేవినాలయమును మరమ్మతు సలిపించినచో బాగుండును.

## బహింసకాదు హసుమ కొండ

[స్వకీయవిలేఖరి]

౧౩౪౩ ఫ షహర్‌వర్ ౭వ తేది గురువారంనాటి పత్రికలో నిజాంరాష్ట్ర నీటి సౌకర్యములు అనుశీర్షికక్రింద ప్రకటింపబడిన వ్యాసములోని ఎనిమిదవ వ్యారగ్రాఫులోని ఇకకొంత మావూరి (బహింస, నాందేడు) జిల్లా సమాచారము వినిపించెదను" అనువాక్యముస్థలమందుకొంత మావూరి [హనుమకొండ, ఓరుగల్లు] సమాచారమునువినిపించెదను" అని పాఠకులు సవరించుకొందురుగాక.''

## వింతలు, విశేషములు

### పసిబిడ్డతో నాగుబాము ఆట

ఇతరులను దగ్గఱకు రానీయని పాము

నాగుబాము పసిబిడ్డను చుట్టుకొని ఆడుకొన్నట్టును అది దానిచేతిలో చానిపడికనపట్టుకొనగా మాటిమాటికి పడగను ముద్దుపెట్టుకొని వినోదము చేసినట్లును కాశ్మీరరాజ్యమునగల శ్రీనగరమునుండి వార్తలందినవి. అచట పర్వదినమగుటచే హిందువులనేకులు నదీస్నానమునకు వచ్చిరి. బిడ్డనుగట్టున కూర్చుండబెట్టి ఒక స్త్రీ స్నానము చేయబోయెను. ఇంతలో నల్లత్రాచుసర్పము ఆబిడ్డను చుట్టుకొని పడగెత్తి ఆడుకొనసాగెను. బిడ్డ చేయిచాపి దానిపడగను పట్టుకొనుచు ఆడుకొనుచుండెను. తల్లి స్నానము చేసివచ్చి బిడ్డపాముతో ఆటలాడుచుండుట చూచి, నిశ్చేష్టయై పోయి కేకలువేసి చుట్టుపట్ల జనమును పిలిచెను. జనము దుడ్డుకర్రలతో చుట్టుముట్టిరి. కాని పాము బిడ్డను వదలలేదు. ఎవరిని దగ్గఱకు రానీకుండ బుసకొట్టుచుండెను. కొంతసేపటినుండి, అది విసుగుపోయినట్టు బిడ్డను విడిచిపెట్టి సమీపమున నున్న బిలములోనికి వెళ్లిపోయెను.

---

బొంబాయిలో ప్రకాశస్వోమ అను ఒకానొక హిందూయువతి ఇటీవల పెండ్లి చేసికొనెను. పెండ్లియైన రెండేండ్ల తర్వాత అతడు ఆమెను విడిచెను. గత జూలై ౧౩ వ తేదీ ఆమె భర్త ఆమెను పరిచయము చేయబడెను. అతడు ఆమె భర్తయగు ప్రకాశస్వోమ బ్రహ్మచారినని చెప్పుకొనుచున్నాడనియు, ఒక స్త్రీని ఆమె పెండ్లిచేసికొనుటకై జాబులు వ్రాసియుండెననియు ప్రకాశస్వోమ నతనితో చెప్పెను. ప్రకాశస్వోమ ఆ జాబులను తెచ్చియియ్యగలవా అని యడిగెను. వాటిని సంపాదించుటకు రూ ౧౦౦ లు అవసరమని అతడు చెప్పెనట. ఆమె అతనికి వ్రాసిన జూలై ౪ వ తేది ౧౦౦ రూపాయలను పైసికి ఇచ్చెను. అయినను అతడు తెచ్చియిచ్చెదనన్న సమయమునకు ఆ లేఖలను తెచ్చియియ్యకపోవుటచే అనుమానముతో ఆ విషయము పోలీసులకు తెలియచేయుబడెను. అతని పోలీసువారు పట్టుకొని కోర్టులో విచారణ జరిపిరి. అతడు ఆధారములు లేనిచో విడుదల పొందవలసి వచ్చెను. ౧౦౦ రూపాయలు నష్టపడినది.

---

### కలకత్తా నీటిగొట్టములో చచ్చిన పక్షి

విషజలముచే జనులకు కడుపునొప్పులు

కలకత్తాలో కొన్నిరోజులనుండి జనులందరు కడుపునొప్పి జబ్బులచే బాధపడుచున్నారు. జూలై ౧౧ వ తేదీ సాయంకాలము కలకత్తా కార్పొరేషను సభలో అడిగినదానికి యం. ఏ. రహిమానుగారు ప్రసంగించగా ఒక పక్షియొక్క శవము నీటిలో మారి నీటిగొట్టములద్వారా పంపబడు నీటిని విషము చేసినదని సమాధానమిచ్చెను. యం. యం. బసవర్మగారు ఆ పక్షియొక్క శరీరము నీటిగొట్టములోపల యుండినగా కనబడెనని చెప్పిరి. ఆ పక్షి నీటి గొట్టముల యుక్త యంత్రములవద్దకు పంపబడెను. చీఫ్ యక్జిక్యూటివ్ ఆఫీసరు ఆపక్షి ఏవిధముగ నీటిలోనికి పోయినదో తెలియుటలేదనిరి. బహుశా నీటిగొట్టములలో నొకదానియొక్క మూత తీసియుండుటచే అది జరిగియుండవచ్చునని.

---

### చచ్చినవాడుఓటిచ్చుట

జబల్పూరు స్థానికసంస్థ సభ్యులను ఎన్నుకొనుటలో చచ్చినవానిపేరుతో అతడు బ్రతికియున్నట్లు అభినయించి ఒకరు ఓటిచ్చిరనియు, ఒకరియింటిలో కిరాయకున్న వానిని బెదరించి వానినుండి ఓటు సంపాదించబడెననియు, ఎన్నికలు జరుగునప్పుడు అభ్యర్థి ఓటర్లనుకొందరిని మందులమిఠాయిని ఆరగించి పంచిపెట్టెనని ఆరోపణలు చేయబడెను ... ౧ వ తేదీ దావా వేయబడినది.

---

### తిండిలేక తల్లి పిల్లవానిని చంపి తానుచచ్చుట

మగడు భార్యకు తిండిపెట్టకపోవుటవలన ఒక గొల్లది తనయొక్క పిల్లవానిని గొనిపోయి ... తల్లి విసుగుజెంది ఆహారమును దొరకక పోవుటవలన తన పిల్లవానిని నీటిలోత్రోసి తానుగూడ నీటిలోపడి మరణించెను.

తరువాత శవములు నీటిపై తేలియాడుచుండగా బయటకు తీయబడెను.

---

### విమానములో భారతీయుని ప్రచండయాత్ర

ఆర్. యన్. చావాలా సుప్రసిద్ధ భారతీయవైమానికుడు ఇతడు విమానములో ప్రపంచమంతయు చుట్టివచ్చుటకు బాకు మూలముగాను ఏర్పాట్లు చేసినాడు. అతడు జూలై ౧౧ వ తేదీ కరాచీవదలి లండనుపోవుటకై జూలై ౧౧ నాడు క్రొత్తఢిల్లీ వదలెను. లండనులో క్రొత్తవిమానమును తీసికొని దానిలో అతడు అట్లాంటికు సముద్రమును దాటును. ఇతడు ఇందులో జయమొందినచో అట్లాంటిక్ దాటిన ప్రథమ భారతీయుడు ఇతడే యగును.

---

### కుడి పక్కనగుండె

సాధారణముగా మనుష్యులకు గుండె ఎడమప్రక్కన యుండును. కాని ఒక మనుష్యునికి కుడిప్రక్కనగుండెయున్నట్లు సాలిటానానుండి ఒక వార్త వచ్చినది. అతడు రోగపరీక్షను పొందుచుండెనట. ఆపరీక్షలో అతనికి కుడిప్రక్కలో గుండె కన్పించెనట. అతడు ఆరోగ్యముగ నుండినాడు.

---

### భూమి గ్రామమును కబళించుట

అష్టం ప్రాంతములో స్పీర్ అను గ్రామమునుండి ఒక వింతవార్త వచ్చినది. అక్కడ భూమి అనేకస్థలములలో పగులు చూపెనట. గ్రామస్థులు భయపడి తమ సామానుతోకూడ ప్రాణ భయముతో బయటపడి మరియొక చోటికి వెళ్లిరి. ... ఇదివరకు ఒకటి రెండు నెలలక్రిందట ఇటువంటి వార్తయొకటి వచ్చియుండెను భూమికూడా, అతి ఎక్కువగనున్నట్లున్నది.

---

మంగలికత్తులు, గవ్వలు, సోడాబుడ్లమూతలు కప్పుల ముక్కలు, గోళ్లు, ఇత్తడిబొంగరాలు చేపలు పట్టుగాలపు కొక్కెములు, ఉప్పుపొట్లములు, పేయాకు, పొగాకు, గాజు సీసాలు, సముద్రపు చేపదంతములు, కర్ర చెవిపెట్టెలు మొదలగు ఎన్నింటినో—వీటిలో ఒక్కొక్కటి ఒక్కొక్కప్పుడు ఒక్కొక్కచోట కావలసినవస్తువులు కొనుటకు డబ్బుగా ఉపయోగింపబడియుండెనని పరిశోధకులు తెల్పుచున్నారు.

---

హాంగ్‌కాంగులో సెలిపోములో మాట్లాడుటకు ప్రార్థిలు ఎక్కువ చేయబడినవని అచటి పండితవర్తకులు బజారు ధరలు మొదలగు ముఖ్యసందేశములను పావురములద్వారా పంపించుచున్నారట. ఈవిధపు టపా ఒక్కొక్కదానికి వారంపైగ దూరములో నుండునట్టి ఫలవృష్టికృత్రిమ ప్రాంతపు ఈ క్షేమముగ విజయవంతముగా పనిచేయుచున్నదట.

---

### అస్థిపంజరమునుజూచి ప్రాణిరూపముచిత్రించుట

అస్థిశాస్త్రము యిప్పుడు చాలా వృద్ధిచెందినది. ఒక మనుష్యునియొక్క అస్థిపంజరమును చూచి, మరి ఏ ఆధారము గాని లేకుండ కండలతోటి ఆమనుష్యుని పూర్ణస్వరూపము ఎట్లుండునో చిత్రించగలవారు యిప్పుడున్నారు. వీరికి అస్థిశాస్త్రసూత్రములే సహాయము.

---

### నడిచే వంతెన

అమెరికాయొక్క రెండుగట్టులమధ్య దూరము ఎక్కువగానుండి నీటిలో నడుచుటకు సాధ్యముకాని సందర్భములో విశ్వము నడిచే వంతెనల సహాయముతో వంతెనలు నిర్మింపబడుచున్నవి. ఈ నడిచే వంతెనలు నీటిలో ఇవతలగట్టునుండి అవతలిగట్టుకు మనుష్యులను నడిపించును.

---


**INSURE YOUR EYES**

దిలావారి కాశ్మీర్, లోటస్‌హనీ ని ఉపయోగించి కండ్లకు జబ్బులు రాకుండ చేసికొనుము. అది కండ్లను స్వచ్ఛముగ, ప్రకాశవంతములుగాను ఉంచును. మరియు అది కండ్లపువ్వులు, కంటిరెప్పలలో నలుసులు పడినట్లుండుట, సమీపదృష్టి, దూరదృష్టి మొదలగు రోగములకు ప్రత్యేకమైన మందు, ఒక ౧ కి రూ ౧ మాదిరి మందులను వాడి చూడవలెను. వివరములు ఉచితము.

KASHMIR SWADESHI STORE
Santnagar Lahore N.


---

### భార్యలకును, భర్తలకును

## నోటీసు

న్యూయార్కునుండి పోయిన ఏప్రిలు ౩౦వ తేది వచ్చినయొకవార్త పరీక్షానాళపు [టెస్టుట్యూబు] అమదలు అనునది వ్యత్యస్తమని సంతాననివనికిసంబంధించిన శాస్త్రములో ప్రవీణులగు యిరువురు ప్రకటించినని తెలియచేయుచున్నది. ఈపద్ధతి ప్రకారము బిడ్డలనుకన్న స్త్రీలలో యొకతెకు తొమ్మిది నెలలశిశువుగలదనియు, మరియొకతె త్వరలోపరీక్షానాళపుశిశువును కనునని యూ వారు చెప్పుచున్నారు.

ప్రకృతివల్ల సాధ్యము కానపుడుమాత్రమే కృత్రిమోపాయములచే శిశువులను పొందుటకు యత్నించవలసినదని మేము భర్తలకును, భార్యలకును అందరికిని సలహా నిచ్చుచున్నాము. భర్తలు అమృతను సేవించువో ప్రకృతిఎన్నటికినితప్పిపోదు. అమృత మంచిబలవర్ధకము, నెత్తురును శుద్ధిచేయును. భార్యలు లోధ్రిను సేవించవలయును. ఇది గర్భాశయమునకు బలము నిచ్చును.

ఈరెండు మందులును మీకు అందరు కెమిస్టులు డ్రగిస్టులవద్ద దొరుకును.

ఏజంట్లు:—

ముత్యాల అండు కో

స్టేషనురోడ్డు, హైదరాబాదు (దక్కన్)

---


తీని అద్భుతప్రదర పోటీకి నిల్చినది. సరియైనగంటలు తీసుకు చేయగడియారము. రూ. ౩-౮-౦ కు మాత్రమే

లిఖితము గట్టి రాసోక్ర వ్రాసిన యంత్రము. గుండ్రని ... ము, గొప్ప సర్కారు అధికారులును, జమీందారులును ... దించబడినది. ధర రూ. ౩-౮-౦ లు. బంగారుది రూ. ... లు. రేడియంతో చేసినది రూ. ౫-౮-౦లు. వలచదగిన పెట్టెపెట్టె బొమ్మలో చూపించినట్టిగ గలది రూ. ... లు బంగారుది రూ ... లు. ... ఒకసారి మాతింటికొరకు ఆర్డరిచ్చినచో తప్పక ... మేలు. పోస్టేజీ ... ఉచితము. ... వాచ్ అండ్ కో., ౧౬-౧, అప్పర్ చిత్పూరురోడ్డు కల్కత్తా